
# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 190 | ఆదివారం 01–12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in


# అభివృద్ధి చేస్తుంటే.. లీడర్లు రెచ్చగొడుతున్నారు

- ఎకరాకు 10 లక్షలు కాదు.. 20 లక్షలు పరిహారం ఇస్తా
- పాలమూరు జిల్లాను మనమే బాగు చేసుకుందాం
- పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- ఈ ఐదేండ్లలో లక్ష కోట్లు జిల్లాకు ఖర్చుపెడతా
- బీఆర్ఎస్ మంటలు పెడుతున్నది బిడ్డలను రెచ్చగొట్టిండ్రు..
- సరిగ్గా ఏడాది క్రితం నియంతృత్వాన్ని బద్దలు కొట్టాం
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ వాళ్లకు నిద్రపట్టడం లేదు
- పాలమూరు జిల్లాకు పారిశ్రామిక వాడ తీసుకొచ్చి తీరుతా
- పాలమూరు రైతు పండుగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు, మహబూబ్‌నగర్:**
పాలమూరు జిల్లాను ఎవడో దత్తత తీసుకునేది ఎంది? మనమే దత్తత తీసుకుందాం అంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆవేశంగా ప్రసంగించారు. గతంలో ఆ నేత ఈ నేత వచ్చి పాలమూరు జిల్లానుదత్తత తీసుకుంటాను నిప్రకటించే వారని.. కానీ ఇప్పుడు ఆ అవసరం లేకుండా ఈ జిల్లా నుంచే ముఖ్యమంత్రి ఉన్నారని చెప్పారు. 70ఏండ్ల క్రితం బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి అయితే ఇన్ని ఏండ్లకు మళ్లీ తాను ముఖ్యమంత్రిని అయ్యానని చెప్పారు. ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోవద్దని చెప్పారు. పాలమూరు జిల్లా ప్రజలు తనకు అండగా నిలబడాలని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అమిస్తాపూర్ లో నిర్వహించిన రైతు పండగ సభలోముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు.

**రైతులను రెచ్చగొడుతున్నారు.**
లగచర్లలో అభివృద్ధి జరుగుతుంటే వీఆర్ఎస్ లీడర్లు రెచ్చగొడుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నిర్వాసితుల మీద కపట ప్రేదు చూ పిస్తున్నారని పేర్కొన్నారు. 'నేను ఈ భూమిలోనే పుట్టాను. ఈ మట్టిలోనే కలిసిపోతా' అని

మిగతా 2లో

# రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ తత్వం బోధపడినట్లుగా ఉంది: హరీశ్ రావు

- కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని వర్గాలను ఏడిపించారని విమర్శ
- కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫాం హౌస్ ఉందని నిరూపించగలవా? అని నిలదీత
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా సమయం కేటాయించే దమ్ముందా? అని ప్రశ్న

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ తత్వం బోధపడినట్లుగా ఉందని, అందుకే మళ్లీ తనకు అవకాశం వస్తుందా? అనే ఆందోళన ఆయనలో కనిపిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అన్ని వర్గాలను ఏడిపించడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫాం హౌస్ ఉన్నట్లు నిరూపించగలవా? అని ప్రశ్నించారు. నిరూపించలేని పక్షంలోసీఎం పదవికి రాజీనామా చేయాలని సవాల్ చేశారు. అబద్ధాలు చెబుతూ ఏడాది పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. ఈ అబద్ధాలతో ఇంకా ఎంతోకాలం మోసం చేయలేవన్నారు. అసెంబ్లీకి రమ్మని రేవంత్ రెడ్డి తమను తెగ పిలు



స్తున్నాడని... ఆ సమయం కోసమే తాము కూడా ఎదురు చూస్తున్నామని చెప్పారు. అసెంబ్లీలో నీ ఏడాది పాలన అసలు రంగు బయట పెట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా సమయం కేటాయించే దమ్ము మీకుందా? అని ప్రశ్నించారు.

# టీజీపీఎస్సీ చైర్మన్ గా బుర్రా వెంకటేశం

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**
టీజీపీఎస్సీ నూతన చైర్మన్ గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తు తం చైర్మన్ గా వ్యవహరిస్తున్న మహేందర్ రెడ్డి పదవీ కాలం డిసెంబర్ 3తో ముగియనున్నది. దీంతో కొత్త చైర్మన్ గా బుర్రా బాధ్యతలు చేపట్టనున్నారు. 2030 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. బుర్రా వెంకటేశం నియామకానికి సంబంధించిన ఫైలుపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. టీజీ పీఎస్సీ చైర్మన్ గా నియమితులైన బుర్రా వెంకటేశం ప్రస్తుతం ఉన్న అన్ని పదవులకు రాజీనామా చేయ నున్నారు. ఆయన ఇప్పటికే వీఆర్ఎస్కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ఆమోదం తెలపనుంది. డిసెంబరు 2న వెంకటేశం బాధ్యతలు స్వీకరించను న్నారు. టీజీపీఎస్సీ చైర్మన్



గా నియామకం కావడం సంతోషంగా ఉందని వెంకటేశం అన్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాతబుర్రా వెంకటేశం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు

# ఏసీబీ వలకు చిక్కిన అవినీతి తిమింగలం..

- పెద్ద ఎత్తున బయటపడుతున్న అక్రమాస్తులు
- అవినీతి నిరోధక శాఖకు చిక్కిన అవినీతి తిమింగలం
- ఇరిగేషన్ ఏఈ నికేష్ ఇంట్లో ఏసీబీ సోదాలు
- పెద్ద ఎత్తున బయటపడుతున్న అక్రమాస్తులు
- దాదాపు రూ.300 కోట్లకు పైగా ఆస్తులు గుర్తింపు

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**
అవినీతి నిరోధక శాఖకు ఓ అవినీతి తిమింగలం చిక్కింది. ఇరిగేషన్ ఏఈ నికేష్ ఇంట్లో ఏసీబీ సోదాల్లో పెద్ద ఎత్తున అక్రమాస్తులు బయటపడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా నికేష్‌కు చెందిన 33 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మార్కెట్ విలువ ప్రకారం దాదాపు రూ.300 కోట్లకు పైగా ఆస్తులను గురించినట్లు సమాచారం. మూడు ఫామ్‌హౌస్‌లతో పాటు మూడు విల్లాలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఎకరాల కొద్ది ల్యాండ్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని చెరువులు దాన్ని పరిసర ప్రాంతాల పరిరక్షణ పర్యవేక్షణ అధికారిగా నికేష్ పనిచేశారు. అవినీతి నిరోధక శాఖకు ఓ అవినీతి తిమింగలం చిక్కింది. ఇరిగేషన్ ఏఈ నికేష్ ఇంట్లో ఏసీబీ సోదాల్లో పెద్ద ఎత్తున అక్రమాస్తులు బయటపడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా నికేష్‌కు చెందిన 33 ప్రాంతాల్లో ఏసీబీ అధి



కారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మార్కెట్ విలువ ప్రకారం దాదాపు రూ.300 కోట్లకు పైగా ఆస్తులను గురించినట్లు సమాచారం. మూడు ఫామ్‌హౌస్‌లతో పాటు మూడు విల్లాలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# అమెరికాలో కాల్పులు.. ఖమ్మం యువకుడు మృతి

మిగతా 2లో

# పాలిటిక్స్‌కు బ్రేక్..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ట్వీట్..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**
రాజకీయాల నుంచి కాస్త విరామం తీసుకుంటున్నట్లు ట్వీట్‌లో తెలిపారు..
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. రాజకీయాల నుంచి కాస్త విరామం తీసుకుంటున్నట్లు ట్వీట్‌లో తెలిపారు. ఈ పనులన్నింటికీ కొద్దిరోజుల పాటు దూరంగా ఉండాలని తాను రిఫ్రెష్ అవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని రోజులుగా రాజకీయాల్లో యాక్టివ్‌గా లేనందున రాజకీయ ప్రత్యర్థులు తనను మిస్ కాకుండా ఉండరని ఆశిస్తున్నా అని ట్వీట్‌లో రాశారు. ఎక్స్ లో కేటీఆర్ చేసిన ఈ ట్వీట్ పై నెటిజన్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మీకు




బదులు బ్యాటింగ్ చేస్తాం సార్.. మిమ్మల్ని మిస్ కాకుండా చూసుకుంటామని నెటిజన్లు రీ ట్వీట్ చేశారు.

# త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్..

- కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**
త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. బేగంపేటలోని ఓ హోటల్‌లో జాతీయ సదస్సులో రంగనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ చర్యలపై దృష్టి పెట్టామన్నారు. హైడ్రా చర్యలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టు తీర్పులు కూడా స్పష్టంగా ఉన్నాయన్న రంగనాథ్.. ఎక్కువగా ధనవంతులే ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైన స్థలాల్లో పేదలకంటే వారే ఎక్కువగా



ఉన్నారంటూ రంగనాథ్ వ్యాఖ్యానించారు. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు ఆక్రమణల్లో ఉన్నారని తెలిపారు.

# ప్రతీ దాడి మరింత బలపరుస్తుంది..

- అమెరికా ఆరోపణలపై తొలిసారి స్పందించిన గౌతమ్ అదానీ..

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**
అదానీ గ్రూప్‌తో పాటు తనపై అమెరికా మోపిన ఆరోపణలపై తొలిసాగారి అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఈ రోజు స్పందించారు. "రెండు వారాల క్రితం అదానీ గ్రూప్‌పై అమెరికా ఆరోపణలు ఎదుర్కొన్నాము. ఇలాంటి సవాళ్లను ఎదుర్కోవడం ఇదే తొలిసారి కాదు. ప్రతీ దాడి మమ్మల్ని మరింత బలపరుస్తుందని మీకు చెప్పగలను. ప్రతీ అవరోధం మరింత ధృడంగా ఉండే అదానీ గ్రూపుకు దాసోహం అవుతుంది" అని రాజస్థాన్ జైపూర్‌లో జరిగిన 51వ జెమ్ అండ్ జువెలరీ అవార్డుల కార్యక్రమంలో అదానీ అన్నారు.
"వాస్తవం ఏంటంటే అనేక రిపోర్టులు ఉన్నప్పటికీ, అదానీ వైపు నుంచి ఎవరూ FCPA ఉల్లంఘన లేదా న్యాయాన్ని అడ్డుకునే కుట్రకు పాల్పడినట్లు అభియోగాలు మోపబడలేదు. అయినప్పటికీ, నేటి ప్రపంచంలో వాస్తవాల కన్నా అబద్ధాలు వేగంగా వ్యాపిస్తాయి. మనం చట్టపరమైన ప్రక్రియ ద్వారా పనిచేయాలి, ప్రపంచస్థాయి నియంత్రణ పాలన పట్ల మా నిబద్ధతన నేను మళ్లీ ధృవీకరించాలనుకుంటున్నాను" అని అదానీ అన్నారు. అదానీ గ్రూప్ విజయాలు సాధించినప్పటికీ, ఎదుర్కొన్న సవాళ్ల మరింత పెద్దవని ఆయన అన్నారు. ఈ సవాళ్లు మనల్ని విచ్ఛిన్నం చేయలేవని, ప్రతీ పతనం తర్వాత మరింత పైకి లేస్తామనే నమ్మకాన్ని అందిచాయని చెప్పారు. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అదానీ గ్రూప్ భారత ప్రభుత్వ అధికారులకు లంచాలుగా 265 మిలియన్ డాలర్లు



మిగతా 2లో



# ఫెంగల్ తుపాను ఎఫెక్ట్...

- తెలుగు రాష్ట్రాల నుంచి పలు విమాన సర్వీసులు రద్దు
- బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను
- చెన్నైలో వరదలు... విమానాశ్రయం మూసివేత
- విమానాల రాకపోకలకు ప్రతికూల వాతావరణం
- ఏపీ, తెలంగాణ నుంచి పలు విమాన సర్వీసుల నిలిపివేత

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
ఆదివారం 01 –12–2024



# ప్రతీ దాడి మరింత బలపరుస్తుంది..

మొదటి పేజీ తరువాయి

చెల్లించిందని ఇటీవల US ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.బిలయన్ డాలర్ల లంచం, మోసానికి పాల్పడినట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీపై న్యూయార్క్‌లో ఒక కేసు నమోదైంది. నిధుల సేకరణ కోసం లంచం ఇచ్చేందుకు ట్రై చేశారని యూఎస్ జస్టిస్ డిపార్ట్మెంట్ అభియోగాలు మోపింది. అదానీతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదైంది. 2 బిలియన్ డాలర్ల లాభం పొందేందుకు సోలార్ ఎలక్ట్రిసిటీ సప్లై కాంట్రాక్ట్ కోసం 250 మిలియన్ డాలర్లను లంచం ఇచ్చినట్లు అభియోగాలు నమోదైయ్యాయి. అయితే, ఈ ఆరోపణ్ని అదానీ గ్రూప్ ఖండించింది.



# అమెరికాలో కాల్పులు.. ఖమ్మం యువకుడు మృతి

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

అమెరికాకు ఉన్నత చదువులకోసం వెళ్లిన తెలుగు విద్యార్థుల వరుస మరణాలు ఆందోళన రేపుతున్నాయి. తాజాగా అమెరికాలో మరో తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. తెలంగాణకు చెందిన నూకారపు సాయితేజ (22) శుక్రవారం జరిగిన కాల్పుల్లో కన్నుమూశాడు. నాలుగునెలల క్రితం చికాగో కాంకోడియా యూనివర్శిటీలో ఎంఎస్ చదివేందుకు అమెరికి సాయితేజ్ వెళ్లిన్నాడు.

ఎంఎస్ చదువుతూనే ఓఫుడ్ జోన్‌లో కౌంటర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. క్యాష్ కౌంటర్‌లోకి చొరబడి నగదు కాజేసి సాయితేజను కాల్చి చంప్పారు దుండగులు. సాయితేజ మృతితో స్వస్థలం ఖమ్మం నగరంలో విషాధ చాయలు అలుముకున్నాయి. ఖమ్మం నగరానికి చెందిన కాంట్రాక్టర్ నూకారపు కోటేశ్వర్ రావ్, వాణీల రెండో సంతానం నూకారపు సాయితేజ. మొదటి కుమార్తె ప్రియ అమెరికాలోనే జాబ్



చేస్తున్నట్లు సమాచారం. సాయితేజ మృతదేహాన్ని భారత్‌కు తీసుకువచ్చేందుకు ఎన్‌ఆర్ఐ ఫౌండేషన్, తానా ఫౌండేషన్ సంప్రదింపులు జరుపుతున్నారు. ఈరోజు, రేపు సెలవు దినం కావడంతో సాయితేజ మృతదేహం భారత్‌కు చేర్చడంలో మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.




# డిసెంబరులో చర్లపల్లి స్టేషన్ ప్రారంభం...

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలో రూ.428 కోట్లతో అత్యాధునిక వసతులతో దాదాపు 100 సంవత్సరాల తర్వాత సరికొత్త రైల్వేస్టేషన్ రూపుదిద్దుకుంది. అదే చర్లపల్లి. ప్రస్తుతం ఉన్న స్టేషన్ ను ఆధునికీకరించడంతో పలు సూపర్ ఫాస్ట్ రైళ్లు ఇక్కడినుంచే ప్రారంభం కాబోతున్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ఉన్న ఒత్తిడిని తగ్గించేందుకే దీన్ని ఆధునికీకరించారు. ఉన్న 5 ప్లాట్ ఫామ్స్ కు తోడు మరో నాలుగు కలిపి తొమ్మిది ప్లాట్ ఫారమ్స్ అయ్యాయి. 19 లైన్ల సామర్థ్యంతో ఉంటాయి. చర్లపల్లి టెర్మినల్ ను విమానాశ్రయం తరహాలో తీర్చిదిద్దారు. 9 ప్లాట్ ఫాంలు, 9 లిఫ్ట్ లు, 5 ఎస్కలేటర్లు, రెండు ఫుట్ ఓవర్ వంతెనలు అందుబాటులోకి వచ్చాయి.

అశ్వనీ వైష్ణవ్ ప్రారంభించాల్సి ఉంది.. వాస్తవనికి ఈరోజు (30వ తేదీ) కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ చర్లపల్లిని ప్రారంభించేలా షెడ్యూల్ రూపొందించారు. అయితే అనుకోని కారణాలవల్ల మంత్రి షెడ్యూల్ రద్దయింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ గా ప్రారంభిస్తారని మొదటినుంచి ప్రచారం జరిగిందికానీ అది వీలుపడటంలేదు. స్టేషన్ నిర్మాణ పనులన్నీ పూర్తయ్యాయి. చర్లపల్లి టెర్మినల్ కు చేరుకునేందుకు రోడ్ల వెడల్పు పనులు కూడా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రధానమంత్రి బిజీ షెడ్యూల్ వల్ల రైల్వే మంత్రి ప్రారంభిస్తారనుకుంటే అది కూడా రద్దయింది. దీంతో వచ్చే నెలలో ప్రారంభం ఉంటుందని అధికారులు వెల్లడించారు. మొత్తం 25 జతల రైళ్లు ఇక్కడినుంచి రాకపోకలు సాగించనున్నాయి. ఆరు ఎక్స్ ప్రెస్ రైళ్లు నడిచేలా, 12 రైళ్లను ఈ స్టేషన్ లో ఆపేలా రైల్వేబోర్డు నుంచి అనుమతులు లభించాయి. హౌరా, షాలిమార్, సంత్రాగచ్చి, జమ్ము, జైపూర్, పాట్నాలాంటి దూర ప్రాంతాలకు నడిచే రైళ్లను ఇక్కడినుంచే నడపాలనే యోచనలో అధికారులు ఉన్నారు. అనుమతులు వచ్చిన తర్వాత వాటిని ప్రకటించారు.

# అమెరికా అదానీని క్రిమినల్ అన్నా.. మోదీ ఆయన్నే సమర్థిస్తున్నారు

**తెలంగాణ ముచ్చట్లు, న్యూఢిల్లీ:**

దేశంలో విద్వేషాలు, విభజనకు బీజేపీ ఆజ్యం పోస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. పారిశ్రామికవేత్త అదానీకి ప్రధాని మోదీ అండగా ఉన్నారని ధ్వజమెత్తారు. ఇటీవల లోక్‌సభకు ఎన్నికైన వయనాడ్ ఎంపీ, తన చెల్లెలు ప్రియాంకతో కలిసి శనివారం వయనాడ్‌లో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. 'లోక్‌సభలో ఓ రాజకీయ సిద్ధాంతంపై మేం పోరాడుతున్నాం. బీజేపీ మాత్రం విద్వేషం, విభజన, కోపం, హింసల గురించి మాట్లాడుతోంది. రాజ్యాంగం ప్రజలందరినీ సమానంగా చూడాలని చెబుతోంది. మోదీ మాత్రం అదానీని ప్రత్యేకంగా చూస్తున్నారు. అదానీని అమెరికా క్రిమినల్ అని అన్నా, ముడుపుల కేసులో ఆయనపై అభియోగాలు మోపినా లెక్కచేయనని.. ఇక్కడ మాత్రం అభియోగాలు మోపబో



మని ప్రధాని చెబుతున్నారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. వయనాడ్ ప్రజల హృదయాల్లో ఉన్న భావనే ప్రియాంకను ఎంపీ స్థాయికి తీసుకొచ్చిందన్నారు.



# ఫెంగల్ తుపాను ఎఫెక్ట్...

- తెలుగు రాష్ట్రాల నుంచి పలు విమాన సర్వీసులు రద్దు
- బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను
- చెన్నైలో వరదలు... విమానాశ్రయం మూసివేత
- ఏపీ, తెలంగాణ నుంచి పలు విమాన సర్వీసుల నిలిపివేత

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుపాను కారణంగా చెన్నై, తిరుపతి నగరాల్లో విమానాల రాకపోకలకు ప్రతికూల వాతావరణం ఏర్పడింది. దీని ప్రభావంతో ఏపీ, తెలంగాణ నుంచి పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లాల్సిన ఏడు విమానాలు రద్దు చేశారు. అదే సమయంలో, తిరుపతి నుంచి హైదరాబాద్ రావాల్సిన ఏడు విమానాలు కూడా రద్దయ్యాయి. అటు, చెన్నైనుంచి హైదరాబాద్ రావాల్సిన మూడు విమానాలు రద్దయ్యాయి. ముంబయి, ఢిల్లీ నుంచి చెన్నై వెళ్లాల్సిన రెండు విమానాలను దారి మళ్లించారు. చెన్నైవిశాఖచెన్నై, తిరుపతివిశాఖతిరుపతి విమాన సర్వీసులు కూడా ప్రతికూల వాతావరణం కారణంగా నిలిచిపోయాయి. ఫెంగల్ తుపాను కారణంగా చెన్నైలో భారీ వర్షాలతో వరదలు ముంచెత్తాయి. దాంతో విమనాశ్రయాన్ని మూసివేశారు.

# ప్రపంచ మద్దతు కూడగట్టండి

**తెలంగాణ ముచ్చట్లు న్యూఢిల్లీ, :**


బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అంతర్జాతీయ మద్దతు కూడగట్టాలని ఆరెస్సెస్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అన్యాయంగా అరెస్టు చేసిన ఆధ్యాత్మికవేత్త చిన్మయ్ కృష్ణదాస్‌ను వెంటనే విడుదల చేయాలని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబళే శనివారం డిమాండ్ చేశారు. 'బంగ్లాదేశ్‌లో హిందువులపై ఇస్లామిక్ ఛాందసవాదులు చేస్తున్న దాడులు, హత్యలు, దోపిడీలు, దహనాలు, అమానవీయ దౌర్జన్యాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ చర్యలను ఆరెస్సెస్ ఖండిస్తోంది' అని ఆయన పేర్కొన్నారు. ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు హింసను అంతం చేయలేని నిశ్శబ్ద ప్రేక్షకులుగా మిగిలిపోయాయని ఆరెస్సెస్ ఆరోపించింది. కాగా, బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రత కోసం ప్రపంచ వ్యాప్తంగా 150కి పైగా దేశాల్లోని లక్షలాది మంది ఇస్కాన్ భక్తులు ఆదివారం (డిసెంబరు 1న) ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఇదిలాఉండగా, చట్టోగ్రామ్‌లో శుక్రవారం వందలాది మంది ఆందోళనకారులు హిందూ వ్యతిరేక, ఇస్కాన్ వ్యతిరేక నినాదాలు చేస్తూ.. మూడు దేవాలయాలపై దాడికి పాల్పడ్డారు.



# అభివృద్ధి చేస్తుంటే.. లీడర్లు రెచ్చగొడుతున్నారు

మొదటి పేజీ తరువాయి

దేవంత్ రెడ్డి చెప్పారు. కొడంగల్ లో పారిశ్రామిక వాడను తీసుకొచ్చితీరుతానని చెప్పారు. తమ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని చెప్పారు. పనిచేయడమే తప్ప గొప్పలు చెప్పుకోవడం పాలమూరు ప్రజలకు తెలియదని. అందుకే తాము గొప్పలు చెప్పుకోవడం లేదని చెప్పారు. సంవత్సర కాలంలో రైతులకు 54 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టామని చెప్పారు. పాలమూరు బిడ్డలు, రైతులే తమ ప్రభుత్వానికిబ్రాండ్ అంబాసిడర్లని చెప్పారు. కుట్రలు, కుతం త్రాలను తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పాలమూరు జిల్లాలో వలసలను పెంచిపోషించారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో పెండింగ్ ప్రాజెక్టులు మొత్తం పూర్తి చేసి 20 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేవరకు నిద్రపోనని చెప్పారు. పాలమూరు జిల్లాకు ఈ ఐదేండ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చుపెడతామని చెప్పారు. లగచర్ల నిర్వాసితులను బీఆర్ఎస్ ప్రభుత్వం రెచ్చగొడుతుందని చెప్పారు. తనకు పాలమూరు జిల్లా తాను పుట్టిన గడ్డ అని పేర్కొన్నారు. అవసరమైతే నిర్వాసి తులకు 20 లక్షల పరిహారం ఇస్తామన్నారు. అయితే ముఖ్యమంత్రి రైతు భరోసా ఊను ఎత్తకపోవడం గమనార్హం.



# గురుకులాలపై బీఆర్ఎస్ కపట ప్రేమ

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

గురుకులాలపై బీఆర్ఎస్ కపట ప్రేమ కనబరుస్తోందని, అఽధికారం పోయిన ప్రస్టేషన్‌లో పిల్లల మరణాలపై రాజకీయం చేయడం బీఆర్ఎస్‌కే చెల్లిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గంభీరావుపేట మండలం గోరంటాలలో రూ.62 లక్షలతో నిర్మించతలపెట్టిన వంతెన పనులు, దమ్మన్నపేటలో రూ.24 లక్షలతో నిర్మించిన పల్లెదవాఖానను ప్రారంభించారు. అనంతరం సిరిసిల్ల కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. అధికారం పోయిన ప్రస్టేషన్‌లో బీఆర్ఎస్ పిల్లల మరణాలపై రాజకీయం చేస్తోందన్నారు. మరోవైపు పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడానికి కేటీఆర్ ఏదీ పడితే అది మాట్లాడుతున్నా దన్నారు. తమకు కూడా అంతకంటే ఎక్కువ మాట్లాడవచ్చని, కానీ తమకు సంస్కారం ఉందని అన్నారు. గురుకులాల సమస్యను రాజకీయం చేసే కుట్రను తప్పుబట్టారు. వాంకిడి ఆశ్రమ పాఠశాలలో శైలజ అనే విదార్థినికి అనారోగ్యం తలెత్తగానే మంచిర్యాలకు, అక్కడి నుంచి నిమ్స్‌కు తరలించారన్నారు. హుటాహుటిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి పరామర్శించారన్నారు. విద్యార్థిని మరణాన్ని బీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో 15 రోజుల వ్యవధిలో ఐదుగురు విద్యార్థులు మరణించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ రోజు కాంగ్రెస్ రాజకీయం చేయలేదన్నారు.

గత సర్కారు రూ.7 లక్షల కోట్లు అప్పు చేసినా..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసినా రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రతీ నెల మొదటి వారంలోనే ఉద్యోగులకు వేతనాలను అందిస్తున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఎప్పటికప్పుడు గురుకులాలను సందర్శిస్తున్నట్లు చెప్పారు. గురుకులాలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ కుట్ర హేయమైన చర్య అన్నారు.

**25 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్థాయి స్కూల్స్**

ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్థాయి స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, మొదటి, రెండు, మూడో దశల్లో ఇంటిగ్రేటేడ్ మాడల్ స్కూల్స్ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికే మొదటి దశ పనులు ప్రారంభించామన్నారు. బీఆర్ఎస్ విద్యను పెట్టుబడి దారులకు వ్యాపారంగా అప్పజెప్పిందన్నారు. అవినీతి అక్రమాలతో సంపాదించిన డబ్బును బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఉద్యోగులను పెట్టుకొని ఖర్చు చేస్తోందన్నారు. సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కో ఆర్డినేటర్ కొండూరు గాంధీ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, నాయకులు చంద్రారెడ్డి, గంగి స్వామి, ఎలుక రాజు, నర్సింలు, కూడెల్లి లక్ష్మణ్, పిట్ల వెంకటి, విఠల్, బాలరాంరెడ్డి, సంతోష్, గంగాధర్‌గౌడ్ ఉన్నారు.



# మీది ఘోరమైన చరిత్ర: కొండా సురేఖపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్

**తెలంగాణ ముచ్చట్లు, హైదరాబాద్:**

తనపై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు, విమర్శలకు బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అదేస్థాయిలో కౌంటర్ ఇచ్చారు. తన గురించి మాట్లాడే అర్హత మీకు లేదంటూ సురేఖపై మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గురుకుల బాట అనే కార్యక్రమం చేపట్టారని ప్రవీణ్ కుమార్ తెలిపారుగురుకుల బాట అని చెప్పగానే కాంగ్రెస్‌కు భయం పుట్టిందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర చేసి విష ఆహారం తినిపిస్తున్నారంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. మీరు ఒక మాతృమూర్తి.. మీకు ఒక ఆడ పిల్ల ఉంది.. అలాంటి మాటలు మాట్లాడవచ్చా? అని ప్రశ్నించారు. తన సొంత పిల్లలను వదిలేసి, వేలాది మంది విద్యార్థులను తన పిల్లలనుకుని సేవ చేశానని చెప్పుకొచ్చారు. వరంగల్‌లో కొండా సురేఖ ఎన్నో అఘాయిత్యాలు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అప్పట్లో మిమ్మల్ని నడిరోడ్డు మీద ఉంచి కౌన్సెలింగ్ ఇచ్చిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అప్పుడు సీఐగా ఉన్నారని.. ఆయనను అడగండి చెబుతాడని అన్నారు. రేవ్ పార్టీల గురించి, బిర్యానీల గురించి రీల్స్ చేసే మీరు.. అన్నం లేని గురుకుల పాఠశాల గురించి ఆలోచించారా? అని కొండా సురేఖను ప్రవీణ్ కుమార్ నిలదీశారు. కొండా సురేఖ మత్తులో ఉండి మాట్లాడుతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.ఘోరమైన చరిత్ర ఉన్న కొండా సురేఖ.. తమ గురించి మాట్లాడితే సహించమంటూ ఆర్ఎస్ ప్రవీణ్ హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట పట్టామన్నారు. మీకు చేతకాకపోతే విద్యాశాఖను బీఆర్ఎస్‌కు అప్పగించాలన్నారు. కొండా సురేఖ స్థాయికి తాను దిగజార దలుచుకోలేదని అన్నారు. మీరు భవిష్యత్ లో తెలంగాణలో మాట్లాడవద్దని కొండా సురేఖకు సూచించారు. మీరు మాట్లాడిన మాటలు వినలేక తెలంగాణలో మహిళలు తలదించుకుంటున్నారని అన్నారు.

మహిళలపై కొండా సురేఖ చేసిన ఆరోపణలకు ఆమెపై కేసు పెట్టాలని కోర్టు చెప్పిందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆమెకు మంత్రిపదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేళ్ల సర్వీసెస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లోకి వచ్చానని.. తనపై ఆరోపణలుంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆరోపణలకు ఆధారాలుంటే సీబీఐ విచారణకు ఇవ్వండి అని కొండా సురేఖను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# గ్యారంటీల పేరుతో దగా చేసిన కాంగ్రెస్..

**తెలంగాణ ముచ్చట్లు ముత్తారం:**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో దగా చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా శనివారం ముత్తా రం మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వికాసం పేరుతో ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటుచేస్తామని ఇచ్చిన హామీ ఎటుపోయిందని ప్రశ్నించారు. ఐదు లక్షల కాదు ఐదు రూపాయలు ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాదిలో ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో అన్ని వర్గాల వారిని దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువ వికాసంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇంటర్నేషనల్ స్కూల్‌కు శంఖుస్థాపన చేశారా అని ప్రశ్నించారు. మేని ఫెస్టో కమిటీ చైర్మన్‌గా 420హామీలకు



రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. పథకాలు అమలుచేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మతపరమైన ఉద్రిక్తతలపై తక్షణ చర్యలు తీసుకోండి..

**తెలంగాణ ముచ్చట్లు, న్యూఢిల్లీ:**

దేశంలో పెరుగుతున్న మతపరమైన ఉద్రికత్తలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరుతూ ప్రముఖ విశ్రాంత ఐఏఎస్ అధికారులు, దౌత్యవేత్తలు, ప్రజాప్రతినిధుల బృందం ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాసింది. 2014లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో హిందూ ముస్లిం సంబంధాలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేసింది. మతపరమైన విభేదాలను తీవ్రతరం చేసిన ఘటనల నేపథ్యంలో మైనారిటీ వర్గాలైన ముస్లింలు, కొంతవరకూ క్రైస్తవుల్లో తీవ్ర ఆందోళన, అభద్రతా భావం చోటు చేసుకున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి పాలనా యంత్రాంగం ముస్లింలపై హింస, వివక్షను ప్రోత్సహిస్తూ, వారిపట్ల పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. గొడ్డు మాంసం తీసుకెళ్తున్నారన్న ఆరోపణలపై వ్యక్తులను కొట్టి చంపడం, విద్వేష ప్రసంగాలు, ముస్లింల ఇళ్లను ధ్వంసం చేయడం వంటి ఘటనలు ఈ ధోరణిని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు.

ముస్లింల యాజమాన్యంలో ఉన్న వ్యాపారాలపై దాడులు జరుగుతున్నాయని, ఇది దేశ ఆర్థిక, సామాజిక పతనానికి దారితీస్తుందని హెచ్చరించారు. విభజన శక్తులకు వ్యతిరేకంగా దృఢమైన వైఖరి తీసుకోవాలని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని గౌరవించేలా, చట్టబద్ధ పాలనను నిలబెట్టేలా చూడాలని కోరారు. ఇటువంటి అలజడుల నేపథ్యంలో సమాజం పురోభివృద్ధి చెందడం సాధ్యం కాదని, 'అభివృద్ధి చెందిన భారత్' కల నెరవేరబోదని ఆ లేఖలో పేర్కొన్నారు. లేఖపై సంతకాలు చేసిన 17మందిలో ప్రణాళికా సంఘం మాజీ కార్యదర్శి ఎన్‌సీ సక్సేనా, ఢిల్లీ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ నజీబ్ జంగ్, మాజీ సీఈసీ ఎస్‌వై ఖురేషీ, ఆర్మీ మాజీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఉద్దీన్ షా తదితరులు ఉన్నారు.





## డిసెంబర్ 5న మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం.. ప్రకటించిన బీజేపీ..

- మహారాష్ట్రలో డిసెంబర్ 05న కొత్త ప్రభుత్వం..
- ప్రకటించిన బీజేపీ..
- సీఎం పోస్టుపై కొనసాగుతున్న సస్పెన్స్..

**తెలంగాణ ముచ్చట్లు, మహారాష్ట్ర:**

మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు డెడ్‌లైన్ పెట్టుకుంది బీజేపీ. కొత్త మంత్రివర్గ ప్రమాణస్వీకారోత్సవ తేదీని బీజేపీ ప్రకటించింది. అయితే, ముఖ్యమంత్రి ఎవరనే దానిపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. డిసెంబర్ 05 సాయంత్రం 5 గంటలకు ముంబైలోని ఐకానిక్ ఆజాద్ మైదాన్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఏకంగా 288 అసెంబ్లీ స్థానాల్లో 233 సీట్లలో గెలిచింది. 132 స్థానాల్లో గెలిచి బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. కూటమిలోని ఏక్‌నాథ్ షిండే శివసేన 57, అజిత్ పవార్ ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నారు.

బీజేపీ కూటమి ధాటికి ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి కేవలం 46 స్థానాలకే పరిమితమైంది. శివసేన ఠాక్రే వర్గం 20, ఎన్సీపీ శరద్ పవార్ 10 సీట్లలో గెలుపొందాయి. కాంగ్రెస్ 100 సీట్లకు పైగా పోటీ చేస్తే కేవలం 16 సీట్లలో మాత్రమే గెలిచింది.ఇదిలా ఉంటే, ఫలితాలు వచ్చి వారం గడిచిన మహారాష్ట్ర సీఎం ఎవరనే దానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ దేవేంద్ర ఫడ్నవీస్‌ని సీఎం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లకు డిప్యూటీ సీఎం పోస్టులు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. సీఎం పోస్టుపై ఢిల్లీలో, ముంబైలో విస్తృత చర్చలు కొనసాగుతున్నాయి. షిండే డిప్యూటీ సీఎంతో పాటు హోం మంత్రిత్వ శాఖ కోరుతున్నట్లు సమాచారం. అయితే, బీజేపీ మాత్రం సీఎం, హోం మినిస్ట్రీ తన వద్దే పెట్టుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.



## భారతదేశం మొత్తం ఒక్క చోట. ఆధ్యాత్మిక శోభ..!!

**తెలంగాణ ముచ్చట్లు,:**

భారతదేశాన్ని అన్వేషించాలనుకుంటున్నారా.. అయితే మీరు మహాకుంభమేళకు రావాల్సిందే. ఇదే మంత్రాన్ని ప్రపంచ దేశాలకు చెబుతోంది భారత్. ఔను.. చల్లటి సాయంత్రం వేళ ఢిల్లీలోని ది అశోక హోటల్ ఒక్కసారిగా ఆధ్మాత్మికతతో నిండిపోయింది. భారతదేశం యొక్క ఆధ్మాత్మికత, సంస్కృతుల వారసత్వం ఇక్కడ కనిపించింది

ఉత్తర్ ప్రదేశ్ పర్యాటక శాఖ మహా కుంభమేళ 2025 కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి అతిథులు, అంబాసిడర్లు,హైకమిషనర్లు హాజరయ్యారు. ప్రయాగరాజ్ యొక్క ఘనకీర్తి వేదిక వద్ద అనువణువున కనిపించింది. ఈ వాతావరణం ఒక ఆధ్మాత్మిక శోభను సంతరించుకుంది. కేంద్ర పర్యాటక,సంస్కృతి శాఖ మంత్రి గజేంద్ర షెకావత్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సంస్కృతిశాఖ మంత్రి జైవీర్ సింగ్‌లు వేదికను అలంకరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది.భారతదేశపు గత శతాబ్దాల సంప్రదాయాలు, సంస్కృతులు,ఘన చరిత్రను జ్ఞప్తికి తెచ్చాయి. ఈ కార్యక్రానికి విచ్చేసి అతిథులకు మహాకుంభమేళ చరిత్రను వివరించారు. అంతేకాదు సంప్రదాయ నృత్యకళాకారులు, సంగీత కళాకారులు ఇచ్చిన ప్రదర్శన అద్భుతం అమోఘం. ఏకంగా సంగమం వద్దకే వెళ్లినట్లుగా అతిథులు అనుభూతిని పొందారు.

ఇక కేంద్రమంత్రి షెకావత్ ఇచ్చిన ప్రసంగం ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన అతిథులను ఆకట్టుకుంది. "అఖండ భారతావనిని ఒక్క చోట చూడాలనుకుంటే మహాకుంభమేళను సందర్శించాల్సిందే" అన్న మాటల్లో భారతదేశ ఆధ్యాత్మికత ఉట్టిపడింది. ఇక మహాకుంభమేళకు రావాల్సిందిగా ఆయన ఆహ్వానం పలుకుతూ కొన్ని లక్షల మంది భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అతిథులకు బస ఏర్పాట్లు, రవాణా సౌకర్యం, అక్కడి ప్రాంతం యొక్క చరిత్రను తెలుసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

ఇక ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జైవీర్ సింగ్ కూడా తన ప్రసంగంతో అతిథులను ఆకట్టుకున్నారు. మహాకుంభమేళ 2025 భారత దేశ యొక్క భిన్నత్వంలో ఏకత్వం అనే సంప్రదాయానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. వసుదైక కుటుంబం అనేదానికి భారత్ ఒక చక్కటి ఉదాహరణ అని చెప్పారు.మహాకుంభమేళ ఒక మతపరమైన వేడుక అని చెప్పడం కంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భిన్న సంస్కృతులు, ఆలోచనలు ఒక్క చోట కలిసే వేదికగా నిలుస్తుందని అన్నారు. మలేషియా, సీషెల్స్,స్విట్జర్లాండ్,నేపాల్ నుంచి వచ్చిన హైకమిషనర్లు ఆధ్యాత్మికత అనుభూతికి లోనయ్యారు. ఖండాలు, మతాలతో సంబంధం లేకుండా ఈ మహాకుంభమేళ వివరణాత్మక కార్యక్రమానికి హాజరవడం నిజంగా హర్షించదగ్గ విషయం.ఇక ఈ కార్యక్రమంలో మహాకుంభమేళ యొక్క లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. ఇది చూసిన ఆహుతులకు ఒళ్లు గొగుర్పాటుకు గురైంది. ఇది చూశాక మహాకుంభమేళ ఇంత గొప్పగా ఉంటుందా అన్న చర్చ వారి మధ్య మొదలైంది.ఇక సాయంకాలం వేళ ముగుస్తున్న కొద్దీ మహాకుంభ్ 2025 ప్రీఈవెంట్ కూడా ముగింపునకు చేరుకుంది.జీవిత కాలంలో ఒక్కసారి వచ్చే ఈ మహాకుంభమేళలో విశ్వాసం,సంస్కృతి,మానవత్వం ఇలా మనిషిలో ఎన్నో మార్పులు తీసుకొస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు ఈ చక్కటి అనుభూతిని నెమరేసుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇక మహాకుంభమేళ కచ్చితంగా ప్రపంచవ్యాప్తంగా ఆధ్మాత్మికతను సంతరింపజేస్తుందనే నమ్మకం అందరిలో కలిగింది.



## కేజ్రీవాల్‌పై దాడి.. పాదయాత్రలో కలకలం!

**తెలంగాణ ముచ్చట్లు, న్యూఢిల్లీ:**

ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ పై దాడి జరిగింది. గ్రేటర్ కైలాష్ ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్ పోశాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఘటన పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

ఉలిక్కపడ్డ కేజ్రీవాల్..

ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుండగా కేజ్రీవాల్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సెక్యూరిటి అతన్ని చుట్టిముట్టి సురక్షితంగా ముందుకు తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనకు ముందే ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన కేజ్రీవాల్.. ఢిల్లీలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీని గ్యాంగ్ స్టర్లు నడిపిస్తున్నారని, దుకాణాలపై జరుగుతున్న దాడుల వల్ల వ్యాపార వర్గాల్లో భయాందోళనలు నెలకొన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆయన కామెంట్స్ చేసిన గంటల వ్యవధిలోనే ఈ దాడి జరగడం సంచలనం రేపుతోంది.

పోలీసులపై కఠిన చర్యలు..ఇదిలా ఉంటే.. కేజ్రీవాల్ పాదయాత్ర చేస్తున్న సమయంలో కొందరు దుండగులు కేజ్రీవాల్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ చెప్పారు. ఢిల్లీలోని వికాస్‌పురిలో అరవింద్ పాదయాత్ర చేస్తుండగా.. కొందరు ఆయన దగ్గరికి వచ్చారని..దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో అక్కడే ఉన్న పోలీసులు.. వారిని అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదని సంచలన ఆరోపణలకు తెర తీశారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆప్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇక బీజేపీ రాజకీయాలు ఎంత నీచానికి దిగజారిపోతాయో ఈ ఘటనతో ఢిల్లీ ప్రజలు చూశారని అతిశీ అన్నారు. ఎన్నికల్లో కేజ్రీవాల్‌ను, ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించలేమని బీజేపీకి తెలుసని.. అందుకే పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్‌ను చంపాలని బీజేపీ కుట్ర చేస్తోందని సంచలన ఆరోపణలు గుప్పించారు.



## ఇరాక్ నుంచి ఇజ్రాయెల్ పైకి డ్రోన్లు...

**తెలంగాణ ముచ్చట్లు, అంతర్జాతీయం**

ఇజ్రాయెల్ హెజ్‌బొల్లాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. అయినా అక్కడక్కడా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. ఇరు దేశాలు ఒకరి మీద ఒకరు ఇంకా దాడులు చేసుకుంటూనే ఉన్నారు. ఈ పరిస్థితులు నెమ్మదిగా సద్దుమణుగుతాయని అందరూ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. తాజాగా ఇరాక్ వైపు నుంచి ఇజ్రాయెల్‌లోకి రెండు డ్రోన్లు దూసుకొచ్చినట్లు ఐడీఎఫ్ అధికారులు తెలిపారు. మధ్యధరా సముద్రంలోని నేవీ మిస్సైల్ బోటు సాయంతో వాటిని తమ ఆర్మీ నేలకూల్చాయని చెప్పారు. అవి 'తూర్పు' నుంచే వచ్చాయని, ఇరాక్ వాటిని ప్రయోగించింది అని చెప్పడానికి అదొక కోడ్ అని ఐడీఎఫ్ అధికారులు వివరించారు.

అప్పుడే తిరిగి రావొద్దు..మరోవైపు ఇజ్రాయెల్-హెజ్బొల్లా మధ్య కాల్పుల విరమణతో లెబనాన్, గాజాలో పరిస్థితులు నెమ్మదిగా సద్దుమణుగుతున్నాయి. సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు తమ ప్రాంతాలకు వెళుతున్నారు. అయితే ఐడీఎఫ్ మాత్రం అప్పుడే తిరిగి రావద్దని హెచ్చరిస్తోంది. కాల్పులు విరమణ మీద ఇంకో ప్రకటన వచ్చే వరకు సురక్షిత ప్రాంతాలను వదిలి రావద్దని చెప్పారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం ఐడీఎఫ్ యుద్ధరంగాలను, సరిహద్దు గ్రామాలను వదిలి వెళ్ళడానికి 60 రోజుల సమయం ఉంది. ఈలోపు ఏమైనా జరొగొచ్చు అని అధికారులు చెబుతున్నారు.



## మాది ప్రజల ప్రభుత్వం

**తెలంగాణ ముచ్చట్లు, మహబూబ్‌నగర్:**

మహబూబ్‌నగర్: 'స్వతంత్ర భారత చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇంత భారీగా ఒకేసారి రూ.2 లక్షలలోపు పంట రుణాల మాఫీ చేయలేదు.. రేషన్‌కార్డు లేకనో, ఆధార్ వివరాలు సరిపోలకనో కొద్దిమందికి రుణమాఫీ కాకపోతే ఇంటింటికి వెళ్లి లెక్కలు తీశాం. మిగిలిన 3.20 లక్షల మంది రైతుల రుణమాఫీకి ఈరోజు రూ.3 వేల కోట్ల చెక్కు ఇచ్చాం. ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వం మాది' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహబూబ్‌నగర్‌లో శనివారం నిర్వహించిన రైతు పండగ సభలో ఆయన మాట్లాడారు. ''ఈ రైతు పండగ సభ చూస్తుంటే నిజంగా సంక్రాంతిలా పెద్ద పండగలా ఉంది. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరవాత గత సంవత్సర కాలంలోనే తీసుకున్న అనేక నిర్ణయాలు ఈ పండగకు కారణం. రైతుల కళ్లలో ఆనందం చూడటానికి రాష్ట్రం తెచ్చుకున్నాం. పదేళ్ల పాలనలో భారాస రైతులకు చేసిందేమీ లేదు. ఇక్కడున్న కృష్ణా జలాలను పాలమూరు, నల్గొండ, ఇతర జిల్లాలకు ఇవ్వడానికి పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడానికి నిధులు ఇస్తూ క్రమం తప్పకుండా సమీక్షలు చేస్తున్నాం. కల్వకుర్తి, భీమా, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలోనే కట్టాం. భారాస పాలనలో కొత్తగా ఏమీ చేయకపోగా పాలమూరును ఎండబెట్టి ఎడారిలా మార్చారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుని సమీక్షించి ప్రతి నెలా బిల్లులు ఇస్తాం అని మేం చెపితే ఈరోజు పనులు జరుగుతున్నాయి.

కాళేశ్వరం నీరు రాకున్నా..రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును భారాస పాలనలో కడితే మేడిగడ్డ కుంగిపోయింది. కేసీఆర్ రూ. లక్ష కోట్లు పోసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పని చేయకపోయినా అందులో నుంచి చుక్కనీరు తీసుకోకపోయినా పకడ్బందీ ప్రణాళికతో పాత ప్రాజెక్టుల నుంచి నీరును మేం ఇవ్వడంతో 66.77 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగుచేసి రికార్డు స్థాయిలో 153 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదని భారాస నేతలు అంటున్నారు.. వేల కొనుగోలు కేంద్రాలు తెరిచి ధాన్యం కొని వారం వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నాం. భారాస తొలి విడత పాలనలో రూ.లక్ష రుణమాఫీ నాలుగు విడతలుగా జమ చేయడం వల్ల వడ్డీలకే సరిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరవాత ఇచ్చిన మాట ప్రకారం రూ.18 వేల కోట్లు ఇచ్చి రూ.2 లక్షల లోపు రుణం ఉన్నవారికి మాఫీ చేశాం. ఇక్కడ రైతులు పండగ చేసుకుంటున్నారు. మీరు ఏడుస్తూనే ఉండండి. పంట నష్టపోతే భారాస పాలనలో పరిహారమే ఇవ్వలేదు. మా హయాంలో వరదలకు పంటలు నష్టపోతే రూ.100 కోట్లు పరిహారంగా ఇచ్చాం. దాదాపు 50 లక్షల మంది కర్షకుల జీవిత బీమా కోసం రూ.1,433 కోట్ల ప్రీమియం కట్టాం. భారాస పాలనలో వ్యవసాయానికి నిలిపివేసిన పలు రాయితీలను తిరిగి ఇవ్వడానికి రూ.73 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాం. మహిళలకు ఐదేళ్లలో వడ్డీ లేకుండా రూ.లక్ష కోట్ల రుణాలను ఇప్పిస్తాం. సంపద సృష్టించి ప్రజలకు పంచడానికి పనిచేస్తున్నాం'' అని భట్టి చెప్పారు.



## దంచికొట్టిన వాన.. వణికిన చెన్నై

**తెలంగాణ ముచ్చట్లు, చెన్నై**

ఫెయింజల్ తుపాను బంగాళాఖాతంలో వంపులు తిరుగుతూ శనివారం చెన్నైకి దగ్గరగా వచ్చింది. ఉదయం 8.30 సమయంలో 110 కి.మీ. దూరంలో కేంద్రీకృతమవగా మధ్యాహ్నానికి 90 కి.మీ. దూరానికి వచ్చింది. 6 గంటల్లో చెన్నైవైపు 20 కి.మీ. కదిలింది. అంతకుముందు శుక్రవారం రాత్రి బంగాళాఖాతంలో తుపాను బలమవడంతో మహానగర వ్యాప్తంగా అత్యంత భారీ వర్షాలు కురిశాయి. మరోవైపు శనివారం తుపాను నిదానంగా కదలడంతో ప్రభావం మరింత పెరిగి చాలా ప్రాంతాలు వర్షానికి నీటమునిగాయి.చెన్నై నగరంపై గాలులు ప్రభావం, వర్షం తీవ్రత రెండూ తీవ్రంగా కనిపించాయి. దీంతో చాలా ప్రాంతాల్లో వరదనీరు ముంచెత్తింది. అధికారుల అంచనాల ప్రకారం ఏకంగా 134 ప్రాంతాలు శనివారం వరదలోనే ఉన్నాయి. 60 కి.మీ. నుంచి 90 కి.మీ. మధ్య వేగంతో నగరం మీదుగా గాలులు వీయడంతో చాలాప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి.

రవాణా అస్తవ్యస్తం..

చెన్నై సెంట్రల్, ఎగ్మూరు స్టేషన్లతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో చాలాచోట్ల రైల్వేస్టేషన్లలోకి సైతం వరదనీరు వచ్చేసింది. పట్టాలు వరదలో ఉండటంతో చాలారైళ్లకు అంతరాయం ఏర్పడింది. నిర్ణీత సమయంకన్నా ఆలస్యంగా నడిచాయి. చెన్నై విమానాశ్రయంలో సైతం వరద పోటెత్తింది. రన్‌వేలు వరదలో ఉండటంతో విమానాలు దిగేందుకు, ఎగిరేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. వర్షాల ఉద్ధృతి పెరగడంతో రాకపోకల్ని ఆపేస్తున్నట్లు, విమానాశ్రయాన్నే మూసేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. శనివారం మొత్తం 55 విమానాలు రద్దయినట్లు అధికారులు ప్రకటించారు.నగరవ్యాప్తంగా రోడ్లలో రాకపోకలకు అంతరాయం ఎదురైంది. 7 సబ్‌వేలు వరదతో నిండటంతో అటుగా ట్రాఫిక్ నిషేధించారు. తీరం వెంబడి రహదారుల్లో తీవ్ర గాలులు ఉండటంతో ఈసీఆర్, ఓఎంఆర్ రహదారుల్లో వాహనాల్ని అనుమతించలేదు. జీఎస్టీ రోడ్డులో వరద ముంచెత్తింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయిన పరిస్థితి. చాలామంది అతికష్టం మీద తమ వాహనాల్ని ముందుకు తీసుకెళ్లాల్సి వచ్చింది.ముప్పు ఇంకా ఉంది..తుపాను తీరం దాటాకా కూడా వర్షం ముప్పు ఎదురయ్యే ప్రమాదముందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. డిసెంబరు 4 వరకు ప్రస్తుతం హెచ్చరికలు జారీచేశారు. ఆదివారం నుంచి సోమవారం ఉదయందాకా 3 జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. విళుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలతో పాటు పుదుచ్చేరికి సైతం ఈ హెచ్చరికలు కొనసాగుతున్నాయి. మరోవైపు 14 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌తో హెచ్చరికలు జారీచేశారు. చెన్నై నగరంతో పాటు తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం, రాణిపేట, తిరువణ్ణామలై, ధర్మపురి, సేలం, అరియలూరు, పెరంబలూరు, తంజావూరు, తిరువారూరు, నాగపట్టిణం, మయిలాడుదురై జిల్లాలతో పాటు కారైకాల్‌కూ హెచ్చరికలు చేశారు. ఇంకో 8 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేశారు. వేలూరు, తిరుపత్తూరు, కృష్ణగిరి, నామక్కల్, తిరుచ్చి, పుదుక్కొట్టై జిల్లాలు ఇందులో ఉన్నాయి. డిసెంబరు 2వ తేదీ ఉదయం నుంచి 3వ తేదీ ఉదయందాకా.. 5 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, 7 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ఇచ్చారు. నీలగిరి, కోయంబత్తూరు, తిరుపత్తూరు, దిండుక్కల్, ఈరోడ్ జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ పరిధిలో ఉండగా.. కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, కరూరు, తేని, మదురై జిల్లాలు ఎల్లో అలెర్ట్ పరిధిలో ఉన్నాయి. 3వ తేదీ ఉదయం నుంచి 4వ తేదీ ఉదయందాకా.. 6 జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను కొనసాగించారు. నీలగిరి, కోయంబత్తూరు, తిరుపత్తూరు, తేని, దిండుక్కల్, ఈరోడ్ జిల్లాలు అందులో ఉన్నాయి.



## శ్రీశైలంలో ఘనంగా అమావాస్య పూజలు.. మల్లన్నను దర్శించుకున్న నటుడు రాజేంద్ర ప్రసాద్

**శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రముఖ క్షేత్రమైన శ్రీశైలంలో అమావాస్య సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్ర పాలకుడు బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల సమయంలో పంచామృతాలు, ఫలోదకాలు, పసుపు కుంకుమ విభూది గంధ జలాలు, బిల్వోదక సుగంధద్రవ్యాలు, శుద్ధజలాలతో అభిషేకాలు విశేష పుష్పార్చన, మహా నైవేద్య కార్యక్రమాలు చేసినట్లు ఈవో చంద్రశేఖర ఆజాద్ తెలిపారు. శ్రీశైలంలో ఘనంగా అమావాస్య పూజలు.. మల్లన్నను దర్శించుకున్న నటుడు రాజేంద్ర ప్రసాద్ శ్రీశైలం : ప్రముఖ క్షేత్రమైన శ్రీశైలంలో అమావాస్య సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్ర పాలకుడు బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల సమయంలో పంచామృతాలు, ఫలోదకాలు, పసుపు కుంకుమ విభూది గంధ జలాలు, బిల్వోదక సుగంధద్రవ్యాలు, శుద్ధజలాలతో అభిషేకాలు విశేష పుష్పార్చన, మహా నైవేద్య కార్యక్రమాలు చేసినట్లు ఈవో చంద్రశేఖర ఆజాద్ తెలిపారు. లోక కల్యాణార్థం ప్రతి మంగళవారం, అమావాస్య రోజుల్లో స్వామివారికి అభిషేకార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరుబయట ఆలయంలో దర్శనమిచ్చే స్వామిని పూజించడంతో భూతప్రేత పిశాచ దుష్ట గ్రహదోషాలు తొలిగి సర్వకార్యానుకూలతతోపాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అర్చకులు తెలిపారు. ప్రతి నెలా వచ్చే అమావాస్య రోజుల్లో సేవాకర్తలు తమ గోత్రనామాలను srisailadevasthanam.org వెబ్‌సైట్‌లో పరోక్షసేవ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. శ్రీశైల టీవీ ఛానల్, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనునున్నట్లు తెలిపారు. వివరాల కోసం 8999901951, 2, 3, 4, 5, 6 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.



## తమిళనాడులో 'ఫెంగల్' బీభత్సం

- తీర ప్రాంతాల్లో భారీ వర్షా లు.. స్తంభించిన జన జీవనం
- చెన్నై ఎయిర్‌పోర్టు బంద్.. విమానాల దారి మళ్లింపు
- పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ పైనా తుఫాను ప్రభావం

**చెన్నై,తెలంగాణ ముచ్చట్లు:**

'ఫెంగల్' తుఫాను ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరిలో శనివారం భారీ వర్షాలు కురిశాయి. చెన్నై నగరంలో కుండపోత వర్షం పడింది. అనేక కాలనీలు, రోడ్లు జలమయమయ్యాయి. దీంతో నగరంలో జనజీవనం స్తంభించిపోయింది. తిరువల్లూర్, కాంచీపురం, కళ్లకురిచి, కడలోర్ జిల్లాల్లోనూ భారీగా వర్షాలు పడ్డాయి. ఈ జిల్లాల్లో స్కూళ్లు, కళాశాలలను మూసివేశారు. తుఫాను కారణంగా గంటకు 80 - 90 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచాయి. దీంతో శనివారం మధ్యాహ్నం 12.30 నుంచి ఆదివారం ఉదయం 4 గంటల వరకు చెన్నై విమానాశ్రయంలో కార్యకలాపాలన్నీ నిలిపివేశారు. చెన్నైకు రావాల్సిన విమానాలను బెంగళూరుకు దారి మళ్లించారు. లోకల్ రైళ్ల సేవలకు సైతం అంతరాయం కలిగింది. భారీ వర్షాలు కురుస్తుండటంతో తమిళనాడులోని ఏడు జిల్లాల్లో రెడ్ అలర్ట్, 10 జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించి.. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాగా, తుఫాను ప్రభావంతో ఆదివారం కూడా తమిళనాడు, పుదుచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతంలో భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.




## మీ 'మహా' అనుమానాలు వింటాం

**తెలంగాణ ముచ్చట్లు:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ రాసిన లేఖకు ఎన్నికల సంఘం స్పందించింది. అనుమానాల నివృత్తి కోసం డిసెంబర్ 3న రావాలని కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్ని ఎలక్షన్ కమిషన్ (ఈసీ) ఆహ్వానించింది. ఎన్నికలు ప్రతిదశలోనూ పారదర్శకంగా జరిగాయని తెలిపింది. చట్టపరమైన ఆందోళనలను, అనుమానాలను పరిశీలించనున్నట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ప్రతినిధి బృందం అనుమానాలు విన్న తర్వాత రాతపూర్వక సమాధానం ఇవ్వనున్నట్లు ఈసీ పేర్కొంది. మహారాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ నిన్న లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ, ఆధారాలు చూపేందుకు అపాయింట్‌మెంటు ఇవ్వాలని కోరిన నేపథ్యంలో ఈసీ సానుకూలంగా స్పందించింది.

"మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయి. కానీ దీనిపై కాంగ్రెస్ పార్టీ పలు అనుమానాలు వ్యక్తం చేసింది. వారి చట్టపరమైన ఆందోళనలను మేం పరిశీలిస్తాం. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం అనుమానాలు విన్న తర్వాత రాతపూర్వక సమాధానం ఇస్తాం" అంటూ కాంగ్రెస్ పార్టీ బృందాన్ని ఈసీ ఆహ్వానించింది.

**మహాయుతి భారీ విజయం**

ఇటీవల వెల్లడైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని సాధించింది. భాజపా 132 సీట్లు సొంతం చేసుకోగా, శిందే శివసేనకు 57, అజిత్ పవార్ ఎన్‌సీపీకి 41 సీట్లు దక్కాయి. విపక్ష మహావికాస్ అఘాడీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. కాంగ్రెస్‌కు కేవలం 16 సీట్లు రాగా, శివసేన(యూబీటీ) 20, ఎన్‌సీపీ(ఎస్‌పీ) 10 స్థానాల్లో మాత్రమే గెలుపొందాయి. దీనితో ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని, ఈవీఎంల్లో మానిప్యులేషన్ జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది.

# గింజనూ కొనలే..

- పేరుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- 15 రోజులుగా కొనుగోలు చేయని వైనం
- కల్లాలు, రోడ్లమీదే వరి కుప్పలు
- అధికారుల నిర్లక్ష్యం
- ఆందోళనలో అన్నదాతలు

**జడ్చర్ల,తెలంగాణ ముచ్చట్లు:**

జడ్చర్ల మండలంలో వరికోతలు మొదలైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించినా ధాన్యం కొనకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జడ్చర్ల మండలంలోని కోడ్గల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా.. నేటివరకు గింజకూడా కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని నెల రోజుల నుంచి తెలుపుతు న్నా.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు లు ఇబ్బందుల పాలు కావాల్సిన పరిస్థితి దాపురించింది.జడ్చర్ల మండలంలో బాదేపల్లి, పెద్ద ఆదిరాల, పోలేపల్లి, కోడ్గల్‌లో ధాన్యం కొనుగోలు కేం ద్రాలను పేరుకే ఏర్పాటు చేశా రు కానీ అక్కడ గింజకూడా కొనుగోలు చేయలేదు. కేవలం బాదేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాత్రం పత్తిమార్కెట్ యార్డులో ప్రారంభించి కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే పెద్ద ఆదిరాల, పోలేపల్లిలో కొనుగోళ్లు ఆల స్యం అవుతుండడంతో ఆయా గ్రామాల రైతులు తమతమ గ్రా మాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సరైన సమయంలో ప్రారంభించక పోవడంతో బాదేపల్లి పత్తిమార్కెట్‌కు ధాన్యం తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. కోడ్గల్ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడంతో రైతులు అక్కడే తమతమ ధాన్యం ఆరబెట్టి తూర్పుపట్టి ఉంచారు.దాదాపు 20రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదీగాక ఫెంగాల్ తూఫాన్‌తో తమిళనాడు, ఏపీలో భారీ వర్షాలు కురుస్తుండడంతో తుఫాను ప్రభావం ఇక్కడికి వచ్చే పరిస్థితి దాపురించి ఉం దని.. అది వస్తే ఆరుబయట ఉన్నధాన్యం కుప్పల పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోడ్గల్ వద్ద దాదాపు 7వేల నుంచి 10వేల బస్తాలకు సంబంధించిన ధాన్యం కుప్పలు ఉన్నా యి. వర్షాలు వస్తే అవి తడిసిపోయే ప్రమాదం ఉంద ని రైతులు భయపడుతున్నారు. ఇప్పటికై నా అధికారులు స్పందించి కోడ్గల్‌లో ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. లేదంటే వర్షాలకు నష్టపోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## 'దేశ GDP వృద్ధి ఊహించనిదానికంటే దారుణం

**తెలంగాణ ముచ్చట్లు:**

దేశ ఆర్థిక వృద్ధి రెండేళ్ల కనిష్ఠానికి క్షీణించడంపై కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. దేశ మధ్యస్థ, దీర్ఘకాలిక ఆర్థిక సామర్థ్యం వేగంగా క్షీణిస్తోందని ఆరోపించింది. భయంకరమైన వాస్తవాలను ఎంతకాలం దాస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు.

**మోదీ కన్నా మన్మోహన్ హయాంలో బెటర్!**

ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో హరియాణా, అసోం, యూపీలోని కార్మికుల వేతనాలు కూడా క్షీణించాయని జైరాం రమేశ్ ఆరోపించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో వ్యవసాయ కార్మికులకు ఏటా వేతనాలు 6.8శాతం చొప్పున పెరిగాయని అన్నారు. నరేంద్ర మోదీ హయాంలో వ్యవసాయ కార్మికులకు వేతనాలు ప్రతి ఏటా 1.3శాతం తగ్గాయని విమర్శించారు."20172022 మధ్య కాలంలో కార్మికులు, స్వయం ఉపాధి కార్మికుల ఆదాయాలు తగ్గాయి. ఇటుక బట్టీ కార్మికుల వేతనాలు తగ్గుముఖం పట్టాయి. దేశ జీడీపీపై వాస్తవాలను ఎంతకాలం విస్మరిస్తారు. ప్రధానమంత్రి హైప్‌ను క్రియేట్ చేస్తున్నప్పుడు దేశ ప్రజలు ఆశతో జీవించడం కొనసాగిస్తున్నారు. 202324 ఆర్థిక సంవత్సరం జులైసెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ 8.1 శాతం వృద్ధి చెందింది. 202223 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 4.3 శాతం వద్ద మునుపటి కంటే కనిష్ఠ స్థాయిలో జీడీపీ వృద్ధి నమోదైంది." అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు.

**అదానీ విషయంలో కేంద్రంపై వ్యంగ్యాస్త్రాలు**

అదానీ గ్రూప్‌పై అమెరికా జరిపిన దర్యాప్తులో భారత ప్రభుత్వం ఏ విధంగానూ భాగం కాదన్న భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. 'అదానీ గ్రూప్ వ్యవహారంలో అమెరికా దర్యాప్తులో భారత ప్రభుత్వం భాగం కాదని విదేశాంగ శాఖ ప్రతినిధి చాలా స్పష్టంగా చెప్పారు. ఈ ప్రభుత్వం తనకు తాను దర్యాప్తులో ఎలా భాగం అవుతుందిలే?" అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేశ్ విమర్శించారు. ప్రభుత్వంపైనే విమర్శలు వచ్చాయనే ఉద్దేశంలో ఈ విమర్శలు గుప్పించారు.

సౌరశక్తి సరఫరా ఒప్పందాలు పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు అదానీ గ్రూపు లంచాలు ఇచ్చారని అమెరికా చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ స్పందించారు. "ఇది ప్రైవేటు సంస్థలు, కొంతమంది వ్యక్తులు, అమెరికా న్యాయశాఖకు సంబంధించిన అంశం. ఇటువంటి కేసుల్లో అనుసరించాల్సిన విధానాలు, చట్టపరమైన మార్గాలు స్పష్టంగా ఉన్నాయి. అవి వాటిని అనుసరిస్తాయని విశ్వసిస్తున్నాం. ఇప్పటివరకు భారత సర్కారుకు ఎటువంటి సంబంధం లేని ఈ అంశంపై అమెరికా ప్రభుత్వంతో ఎటువంటి చర్చలు జరపలేదు" అని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తాజాగా విమర్శలు గుప్పించింది.

HMWS&SB

# ఓటీఎస్ అట్టర్ ఫ్లాప్

- ముగిసిన గడువు..రెండు నెలల సమయం ఇచ్చినా ఫలితమివ్వని వైనం
- రూ.1255కోట్ల లక్ష్యం. వచ్చింది రూ.110కోట్లే

**తెలంగాణ ముచ్చట్లు:**

దీర్ఘకాలికంగా పేరుకుపోయిన నల్లా బిల్లులను వసూలు చేసేందుకు జలమండలి అందుబాటులోకి తెచ్చిన వన్ టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పథకం ఆట్టర్‌ఫ్లాప్ అయ్యింది. రెండు నెలల పాటు ప్రభుత్వం అవకాశం ఇవ్వగా..శనివారంతో ఈ గడువు ముగిసింది. కేవలం దాదాపు లక్షకు పైగా ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోగా, జలమండలి కేవలం రూ.110కోట్లు మాత్రమే ఆదాయాన్ని సమకూర్చుకున్నది. వాస్తవంగా డొమెస్టిక్, డొమెస్టిక్ స్లమ్, కమర్షియల్, ఇండస్ట్రీయల్, ఎంఎస్‌బీ, బల్క్, కాలనీలు, ప్రభుత్వ, కేంద్ర రంగ సంస్థలు కలిపి 7.18 లక్షల కనెక్షన్లకు ఓటీఎస్ వర్తింపు కాగా.. వీటి నుంచి రూ. 1961 కోట్ల మేర బకాయిలు రావాల్సి ఉందని జలమండలి అంచనా వేసింది. ఇందులో రూ.705 కోట్ల మేర వడ్డీ మాఫీ కానున్నది. రూ. 1255 కోట్ల మేర బకాయిలు వసూలు చేయడమే లక్ష్యంగా ఓటీఎస్‌ను డివిజన్ల వారీగా స్పెషల్ డ్రైవ్ చేపట్టినా.. ఫలితం లేదు..దీనికి కారణాలు లేకపోలేదు.ఓటీఎస్ జీవో వెలువడిన తర్వాతనే జలమండలి విధి విధానాలు రూపొందించి దాదాపు 17 రోజుల పాటు సమయం తీసుకున్నది. దీనికితోడు దసరా, దీపావళి జంట పండగలు వచ్చాయి. 90 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఎక్కువ శాతం సిబ్బంది సమయం కేటాయించారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కరువైంది. అన్నింటికంటే ముందు ఆఫిడవిట్, సెల్ఫ్ డిక్లరేషన్‌పై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడంలో అధికారులు విఫలమయ్యారు. గతంలో దాదాపు ఓటీఎస్ రూపంలో రూ. 250కోట్లకు పైగా ఉంటే ఈ సారి మాత్రం జలమండలి రూ.110కోట్లకే సరిపెట్టుకున్నది. కాగా ఓటీఎస్ సద్వినియోగం చేసుకోని వారి నల్లా కనెక్షన్లను తొలగిస్తామని జలమండలి హెచ్చరికలు జారీ చేస్తుండడంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది.




## తహసీల్ కార్యాలయాల ముట్టడి

- రూ.12 వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మికుల డిమాండ్
- కాంగ్రెస్ మోసం చేసిందని మండిపాటు

**బోధన్ రూరల్‌తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.12 వేల జీవనభృతి అందించాలని డిమాండ్ చేస్తూ పలు మండలాల్లో వ్యవసాయ కార్మికులు శనివారం ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ధర్పల్లి, బోధన్ తహసీల్ కార్యాలయాలను ముట్టడించారు. అంతకు ముందు ఆయా మండలాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐపీకేఎంఎస్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. రాష్ట్రంలో 50 శాతానికి పైగా వ్యవసాయ కార్మికులు ఉన్నారని, ఏడాది పొడవునా పని దొరకడం లేదన్నారు. పని దొరికినా ఆదాయం అంతంత మాత్రమే అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు రమేశ్, రాజేశ్వర్, దామోదర్, లింబన్న, కిశోర్, ఆశన్న తదితరులు పాల్గొన్నారు. డిమాండ్ల సాధనకు సోమవారం కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాకువ్యవసాయ కార్మికులు భారీగా తరలిరావాలని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవారాంపిలుపునిచ్చారు. ఆర్మూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దొంగ మాటలు చెప్పిగద్దెనెక్కిన కాంగ్రెస్ హామీల అమలులో విఫలమైందని మండిపడ్డారు.



## పెళ్లి కాదు.. పై చదువులు ముఖ్యం

**తెలంగాణ ముచ్చట్లు:**

ఈ కార్పొరేట్ యుగంలో పిల్లలకు సాదాసీదా చదువులు చెప్పిస్తామంటే కుదరదు. ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ చదివించేసి గొప్పలు చెప్పుకోవడం నిన్నటి తరం తల్లిదండ్రులకు చెల్లింది! ఈ తరం అమ్మానాన్నలు కూడా అదే పాటిస్తామంటే కుదరదు. మీ పిల్లలకు టాలెంట్ ఉంటే సరిపోదు. వాళ్ల ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించడం మీ బాధ్యత. అనామక కాలేజీలో ఎంత పెద్ద చదువు చదివిస్తే ఏం లాభం! ఉద్యోగాల వేటలో, కార్పొరేట్ రేసులో మీ బిడ్డలు మెరుపు వేగంతో పరిగెత్తాలంటే.. పెద్ద సంస్థల్లో చదివించడం తప్పనిసరి. ఒక్కోసారి ఎంతటి ప్రతిభ ఉన్నా.. కోరుకున్న కాలేజీలో సీటు రాకపోవచ్చు. ముందస్తుగా మీరు ప్లాన్ చేసుకుంటే గానీ పేరెన్నికగన్న సంస్థలో సీటు పొందలేరు.

**దేనికెంత కేటాయించాలి..**

కాలం ఎంత మారినా.. తల్లిదండ్రుల మైండ్‌సెట్ మారడం లేదు. అబ్బాయి చదువు కోసం పొదుపు చేసే చాలామంది, అమ్మాయిల విషయంలో పెళ్లి కోసమని డబ్బు దాస్తుంటారు. మంచి ఉద్యోగంలో ఉన్నవాళ్లు పాతిక లక్షల వరకు కూడబెడుతుంటారు. అదే సమయంలో ఎడ్యుకేషన్ దగ్గరికి వచ్చేసరికి రెండు, మూడు లక్షల్లో లక్ష్యం అందుకోవాలని భావిస్తుంటారు. పెండ్లికి కేటాయించిన మొత్తాన్ని మీ అమ్మాయి చదువుపై ఇన్వెస్ట్ చేసి చూడండి! ఆమె ప్రయాణం జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుంది!! దీప్తి కథ చదివితే మీకు ఈ విషయం మరింత లోతుగా అర్థమవుతుంది. దీప్తి చలాకీ అమ్మాయి. ఆమె చెల్లెలు ఇంటర్ చదువుతున్నది. వీళ్ల నాన్న బ్యాంకు ఉద్యోగి. తల్లి కూడా బ్యాంకులోనే పనిచేసేది. ఆర్థికంగా వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ. రెండు ఫ్లాట్లు ఉన్నాయి. పిల్లల కోసం ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసింది. రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.45 లక్షలు వచ్చాయి. ఈ మొత్తంతో స్థలం తీసుకున్నారు. దీప్తి ఎంబీఏ చదువుతానంది. తల్లిదండ్రులు కూడా సంతోషంగా అంగీకరించారు. రూ.3 లక్షల్లో ఎంబీఏ అయిపోతుంది. చిన్నమ్మాయి చదువుకు మరో ఐదారు లక్షలు సరిపోతాయి అనుకున్నారు. రెండు ఫ్లాట్స్‌లో ఏ ఒక్కదాన్ని విక్రయించినా రూ.60 లక్షలు వస్తాయి. ఆ మొత్తంతో ఇద్దరు బిడ్డల వివాహాలు ఘనంగా చేసేయొచ్చు అని భావించారు. అందరూ ఇలాగే ఆలోచిస్తారు. పైపైన చూస్తే ఈ ప్రణాళిక పర్‌ఫెక్ట్‌గా ఉందని కూడా అనిపిస్తుంది. కానీ, దీప్తి తల్లిదండ్రులు కాస్త డిఫరెంట్‌గా ఆలోచిస్తే.. ఆ పిల్లల జీవితాలు మరింత ఉన్నతంగా ఉంటాయి.

**పెళ్లి దగ్గరే ఆగిపోవద్దు..**

దీప్తి తండ్రి ఇలా చేస్తే.. బిడ్డకు మహోన్నతమైన లైఫ్‌ను అందించినట్టు అవుతుంది. అదెలాగంటే.. కూతురు పెండ్లికోసం అనుకున్న రూ.30 లక్షలు ఆమె చదువుకు బదలాయిస్తే ఫలితం పదింతలు ఉంటుంది. ఎంబీఏకు రూ.30 లక్షలు ఏంటి? అంటారా! సాదాసీదా కాలేజీలో చదివితే.. పాతికవేల ఉద్యోగంతో సరిపెట్టుకోవాలి. అదే ప్రముఖ బిజినెస్ స్కూల్స్‌లో చదివిస్తే ఆరంభ వేతనమే రూ.15 లక్షల (సంవత్సరానికి) వరకు ఉంటుంది. చాలా తర్జనభర్జనల తర్వాత దీప్తి తండ్రి సాహసం చేశాడు. ఆమెను ప్రఖ్యాత బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏలో చేర్పించాడు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో దీప్తి ఏడాదికి పాతిక లక్షల రూపాయల ప్యాకేజీ అందుకుంది. పాతికేండ్లు సర్వీస్ చేసిన తన తండ్రి జీతం కన్నా దీప్తి ప్రారంభ వేతనం ఎక్కువ! ఆయన తీసుకున్న తెలివైన నిర్ణయం దీప్తి జీవితాన్ని మాత్రమే కాదు.. ఆమె తర్వాతి తరాల జీవితాలనూ ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది అనడంలో సందేహం లేదు. ఏతావాతా విషయం ఏంటంటే.. ఆడపిల్లల సెటిల్మెంట్ పెళ్లి దగ్గరే ఆగిపోవద్దు. విలువైన చదువు చెప్పించాలి. ద బెస్ట్ యూనివర్సిటీలో చదివించాలి. అప్పుడే అది పర్ఫెక్ట్ సెటిల్మెంట్ అనిపించుకుంటుంది.

**ఓ తండ్రి ఆవేదన**

ఫెయిల్యూర్స్‌కు చిరునామాగా మిగిలిన ఓ తండ్రి కథ ఇది. సంపన్న కుటుంబంలో పుట్టినా.. అందుకు తగ్గట్టుగా ఆయన ఏనాడూ వ్యవహరించలేదు. భార్యను నానా అగచాట్లకూ గురిచేశాడు. దాదాపు ఆస్తులన్నీ కరిగిపోయాక అతనికి జ్ఞానోదయం అయింది. అప్పటికే కూతురు నీట్ రాసింది. అనుకున్నంత ర్యాంకు రాలేదు. ఉన్న ఆస్తంతా అమ్మేసి కూతురిని ప్రైవేట్‌లో ఎంబీబీఎస్ చేయించాలని నిర్ణయించుకున్నాడు. కూతురు వద్దు నాన్న! నేను బీఫార్మసీ చేస్తానంది. అందుకు ఆ తండ్రి ఒప్పుకోలేదు. 'నా తప్పులకు నీ భవిష్యత్తు భారం కావొద్ద'న్నాడు. 'నేను మీ అమ్మను ఎన్ని రకాలుగా హింసించానో నాకు తెలుసు. ఆమె స్థానంలో ఎవరున్నా.. నన్ను వదిలిపెట్టేవారే! నీ తల్లి నాకన్నా అందగత్తె! పెళ్లి సమయంలో ఆస్తులు కూడా తెచ్చింది. అన్నీ ఉన్నా.. సంపాదించే శక్తిలేక, ఆమె కాళ్లమీద నిలబడి బతకగలనన్న నమ్మకం లేక.. ఈ నరకంలోనే ఉండిపోయింది. నీ కోసం నన్ను భరించింది. సొంతంగా సంపాదించలేని ఆమెకు నిన్ను పోషించే శక్తి లేదు. రేపు నీకు అలాంటి దుస్థితి రావొద్దు. ఉన్నతంగా చదివి, మంచి పొజిషన్‌లో ఉంటే.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకోగలుగుతావు. ఆర్థిక స్వాతంత్ర్యం ఉన్నప్పుడే అది సాధ్యమవుతుంది' అని నచ్చజెప్పాడు. ఉన్న ఒక్క ఆస్తినీ అమ్మేసి కూతురును మంచి కాలేజీలో మెడిసిన్‌లో చేర్పించాడు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# బీసీ కమిషన్ ఛైర్మన్ కు వినతి పత్రం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ ఖాసిం తో కలసి తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ని, హైదారాబాద్ లోని వారి ప్రధాన కార్యాలయము లో కలిసారు. ముస్లిం కమ్యూనిటీ యొక్క దామాషా జనాభాతో సమానంగా స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం కోసం వినతి పత్రం అందించారు. రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, మేము మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎన్ జిఓ), తరువాతి ఎన్నికలలో స్థానిక సంస్థల్లో ముస్లిం కమ్యూనిటీ యొక్క దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించే వరకు, మేము కూడా విశ్వసిస్తున్న సంబంధిత నివేదికల ఆధారంగా, గౌరవనీయమైన జస్టిస్ సచార్ కమిటీ, సుధీర్ కమీషన్ ముస్లిం సమాజ వెనుకబాటుతనాన్ని వెల్లడించాయని మేము దృష్టికి తీసుకు వస్తున్నామని అన్నారు. ముస్లిం సమాజం, తదుపరి ఎన్నికలలో, ముస్లిం సమాజం వెనుకబాటుకు గురి కాకూడదని, స్థానిక సంస్థల్లో దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అణగారిన ముస్లిం సమాజానికి సామాజిక న్యాయం చేయాలని వినతి పత్రంలో తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఎంపీజె వినతి పత్రం స్వీకరించి, సానుకూలంగా స్పందించారు.





## వసతిగృహాల పరిస్థితులపై రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుల సమీక్ష

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ వసతిగృహాలలోని పరిస్థితులను అధ్యయనం చేయడం కోసం రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు విశ్వేశ్వరరావు హనుమకొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశమై, వసతిగృహాల శుభ్రత, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయం, వంటసౌకర్యాల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.అధిక వసతి గృహాల్లో కట్టెల పొయ్యిలను వాడుతున్నందున ప్రత్యేక వంటగదులు ఏర్పాటు చేసి, వంట గ్యాస్ సదుపాయం కల్పించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. వసతిగృహాల ఫుడ్ కమిటీల్లో విద్యార్థులను సభ్యులుగా నియమించడం వంటి సూచనలు చర్చించబడ్డాయి.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ అధికారి వాసంతి, బీసీ సంక్షేమ అధికారి రామిరెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మురళీధర్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి ప్రేమకళ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## కేయూ కామన్ మెస్‌ను సందర్శించిన ప్రజాప్రతినిధులు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే మరియు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కలిసి కాకతీయ విశ్వవిద్యాలయంలోని కామన్ మెస్‌ను శనివారం సందర్శించారు. ఈ సంధర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ, మెస్‌లోని వసతులు, ఆహార నాణ్యత, శుభ్రత వంటి అంశాలను సమీక్షించారు. విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, మెరుగైన వసతుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్శన విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం సృష్టించడంలో ముందడుగుగా నిలిచింది. విద్యార్థుల అవసరాలు, మెస్ నిర్వహణలో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించడం ద్వారా ప్రజాప్రతినిధులు తమ ప్రజాసేవా దృక్పథాన్ని మరోసారి చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కేయూ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## హైకోర్టు జడ్జి నగేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ హైకోర్టు జడ్జి నగేష్ భీమపాక "ఇండియన్ కాన్స్టిట్యూషన్ కాన్సెప్ట్" పై నిర్వహించిన సెమినార్లో పాల్గొనడానికి హనుమకొండకు విచ్చేసిన సందర్భంగా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో జడ్జి నగేష్ భీమపాకకు స్వాగతం పలుకుతూ, జిల్లా సంబంధిత విషయాలపై సౌహార్ద వాతావరణంలో చర్చించారు. భారత రాజ్యాంగ భావనలపై నిర్వహించే ఈ సెమినార్ జిల్లా అభివృద్ధికి మరింత శ్రేయస్కరమని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## అమెరికాలో కాల్పుల్లో ఖమ్మం జిల్లా విద్యార్థి మృతి పట్ల ఎంపీ సంతాపం

- సాయి తేజ కుటుంబ సభ్యులకు ఫోన్లో పరామర్శ
- ముఖ్యమంత్రికి లేఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో వాకబు చేసిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

అమెరికాలో తుపాకీ తూటాలకు ఖమ్మం జిల్లా విద్యార్థి బలి అవడం పట్ల ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడైన నూకారపు సాయి తేజ.. భారత కాలమాన ప్రకారం శనివారం తెల్లవారుజామున దుండగుల కాల్పుల్లో మృతి చెందిన దుర్ఘటన తెలుసుకొని తీవ్ర సంతాపం ప్రకటించారు. నగరంలోని రాపర్తి నగర్ లో నివాసం ఉంటున్న మృతుడి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ద్వారా ఫోన్లో విద్యార్థి తండ్రి నూకారపు కోటేశ్వర రావు తో ఎంపీ మాట్లాడి.. వివరాలు తెలుసుకున్నారు. ఎంఎస్ చదివేందుకు నాలుగు నెలల కిందటే అమెరికా వెళ్లాడని.. ఇప్పుడు ఇంతటి ఘోరం జరిగిందని అతను కన్నీరు మున్నీరవగా.. ధైర్యంగా ఉండాలంటూ ఎంపీ ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమెరికాలో ఉన్న సాయి తేజ మృతదేహాన్ని మన దేశానికి త్వరగా రప్పించేందుకు.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి అభయమిచ్చారు. అలాగే విదేశీ మంత్రిత్వ శాఖతో కూడా మాట్లాడినట్లు ఎంపీ తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ...బీజేపీ యాత్రా

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండలోని హంటర్ రోడ్ క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. డిసెంబర్ 1 నుండి తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ చేపట్టబోయే యాత్రా కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలు చర్చించబడ్డాయి.

ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన వైఫల్యాలపై చార్జిషీట్ సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి డివిజన్, మండల స్థాయిలో బైక్ ర్యాలీల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని, ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరాన్ని స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ రత్నం సతీష్ షా, అసెంబ్లీ ప్రాముఖ్ బన్న ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, తక్కలపల్లి రాజేశ్వరరావు, జలగం రంజిత్, నాంపల్లి శ్రీనివాస్, వన్నాల వెంకటరమణ, మజ్జిగ జైపాల్, మాజీ జెడ్పిటిసి రేణికుంట్ల సునీత తదితరులు పాల్గొన్నారు.





## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రైతు పండుగ సంబరాలకు భారీగా తరలి వెళ్లిన గ్రామస్తులు
- వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్నగర్ లో నిర్వహించిన రైతు సంబరాలకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఆదేశం మేరకు గ్రామ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులను, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అధిక సంఖ్యలో తరలించడం జరిగింది. రైతులను ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులో తరలించడం జరిగింది. రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఆయన అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, మరి ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. రైతు పండుగ సంబరాలకు విశేష స్పందన వచ్చిందని, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేసినందుకు రైతులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సి .వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాల్ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, విజయ్ కుమార్, వడ్డే శేఖర్, దిండు రవీందర్, వివేక్, గుండెల ఆంజనేయులు, చందు రెడ్డి, ఉప్పరి రామచంద్రయ్య, గోవర్ధన్ రెడ్డి, మిల్లర్ రాజు, కుమ్మరి కొండన్న, ఆనంద్ గౌడ్, కానాపురం మన్నెం ,మహిళా సమాఖ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, ఏ ఈ ఓ వినోద్ కుమార్, రైతులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తి లో హెల్త్ అండ్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పర్యవేక్షణ లోపం

- కంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి పట్టణంలో పలు హోటల్స్ మరియు మాల్స్ స్ట్రీట్ ఫుడ్ పై నిఘా ఉంచాలని వనపర్తి కంటెస్టెడ్ స్వతంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ హెల్త్ అధికారులను కోరారు. వ్యాపారమే ధోరణిగా నేడు ప్రజల ఆరోగ్యం పై ఏ మాత్రం భాద్యత లేకుండా పరిశుభ్రత పాటించని వారిపై ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. వనపర్తి లో ఫుడ్ అండ్ హెల్త్ అధికారులు ఉన్నారా లేరా విషయం ప్రశ్నార్ధకంగా మారిందని , ఈ విషయంపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



## విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని విద్య కమిషన్

- బీఆర్ఎస్ యువ నాయకుడు పోలిశెట్టి ప్రతాప్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలన విద్యా వ్యవస్థ పై కనీసం సమీక్ష కూడా లేదని ఖిల్లా ఘనపూర్ మండల బీఆర్ఎస్ యువ నాయకుడు పోలిశెట్టి ప్రతాప్ విమర్శించారు. గురుకుల సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతలేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, ఫుడ్ పాయిజన్ తో అవస్థకు గురవుతున్నారు అంటూ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు పోలిశెట్టి ప్రతాప్ అన్నారు . శనివారం ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ.. ఒకే ఉన్నత పాఠశాలలో మూడుసార్లు ఫుడ్ పాయిజన్, అయినా అధికారుల్లో ఎలాంటి మార్పు లేదు, గురుకులాలో మౌలిక వసతులు లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. భవిష్యత్తులో ఇదే పునరావతమైతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి పక్షాన బిఆర్ఎస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతమని హెచ్చరించారు.





## రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- హసన్ పర్తి మండలం లో రైతుల సంబరాలు

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు.దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ తో పాటు, రైతు పండించిన సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ రైతుల అకౌంట్ లో జమ చేసి రైతు సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నందన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి , ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి , మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వట్టే శ్రీనివాసరెడ్డి , పెడపల్లి సొసైటీ చైర్మన్ గోపాల్ రెడ్డి , ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జాడి రాజీవ్ గాంధీ , గౌరీ రాజిరెడ్డి , పల్లె దయాకర్ కాంగ్రెస్ నాయకులు బుర్ర సారంగపాణి , కనపర్తి కిరణ్ , రేణిగుంట్ల అశోక్ , వీసం సురేందర్ రెడ్డి , ఎర్ర ప్రకాష్ , ఎల్లాపూర్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , వీరబోయిన తిరుపతి , పెడపల్లి రవి , చంటి రెడ్డి , కుమార్ , గోవర్ధన్ , బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మోతె బాబు దశదిన కర్మలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:**

మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మోతె బాబు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం నిర్వహించిన దశదిన కర్మలో బిఆర్ఎస్ నాయకులు ఎర్ర అశోక్, బొల్లెపాక సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోతె బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాబు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం నాయకులు మోతె బాబు కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మోతె బాబును స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నల్ల మమత రవి,బాణాల మౌనిక కుమార్,నాయకులు నల్ల రాజేంద్ర ప్రసాద్,పట్ల రమేష్,బొల్లెపాక రమేష్,ఎడ్ల వంశీ,నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



## దశదిన కర్మ హాజరైన బాదావత్ సైదులు నాయక్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

కొత్తగూడెం నియోజకవర్గం కారుకొండ రామవరం గ్రామంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నయ్య మాలోత్ వాల్య నాయక్ ఇటీవల మృతి చెందారు. శనివారం దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట గుగులోతు సంతు, గుగులోతు మంగ్యా, భూక్యా కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.






# బాలలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

**○ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

బాలలు సోషల్ మీడియా కు ఎంతదూరంగా ఉంటే అంతమంచిదని, అందుకే సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాస్థాయి బాలల దినోత్సవ వేడుకలను పిల్లలు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం బాలల హక్కుల థీమ్ "బాలల భవిష్యత్తు కొరకు బాలల హక్కుల కొరకై నిలబడదాం" అని తెలియజేస్తూ బాలలకు హెల్త్ అండ్ సేఫ్టీ గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలలందరూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బాలల హక్కుల వారోత్సవాలలో నిర్వహించే పలు కార్యక్రమాలు బాలలకు వారి హక్కులపై అవగాహన కలిగిస్తాయని అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ చిల్డ్రన్స్ డే సందర్భంగా బాలలకు శుభాకాంక్షలు తెలిపి హనుమకొండ జిల్లాలోని వివిధ సిసిఐ బాలలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి మాట్లాడుతూ బాలలలో ఉన్న ప్రతిభను వెలికితీస్తే అద్భుతాలు చేయగలరని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన గావించారు ఈ సందర్భంగా ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ లో రెండవ స్థానం పొందిన అర్జున్ ను ఘనంగా సన్మానించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల కు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇవి. శ్రీనివాస్, కార్పొరేటర్ రావుల కోమల, ప్రాజెక్టు లెవెల్ సిడిపిఓలు స్వాతి, భాగ్యలక్ష్మి, సి డబ్ల్యూ సి మెంబర్స్, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బాల సదనాల నిర్వాహకులు, చైల్డ్ లైన్, డిసిపియు సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి పిల్లలు, వివిధ పాఠశాలల నుండి 800 మంది చిన్నారులు పాల్గొన్నారు.



## దేవాలయాలను సందర్శించిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శనివారం కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారి ఆలయం, వేయి స్తంబాల దేవాలయం, ఐనవోలు మల్లిఖార్జున స్వామి దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు శాలువాతో ఆయనకు సత్కారం చేసి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం భక్తి భావనతో కూడిన వాతావరణంలో సాగింది.





## గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ సమావేశం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ సమావేశం ఛైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జాతీయ నాయకులు కొప్పుల రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "కష్టపడ్డ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుంది. కింది స్థాయి నాయకుల కృషితోనే మనం అధికారంలోకి వచ్చాం. రాబోయే పదవుల్లో వారికి ప్రాధాన్యం ఇస్తాము," అని చెప్పారు.బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ, "కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని 8 లక్షల కోట్ల అప్పులతో ఆర్థికంగా దివాళా తీయించారు. వారి పాలన అడ్డగోలుగా సాగింది," అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన మంచి పనులను గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలని, బీజేపీ మతతత్వ ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని కావాల్సిన అవసరం ఉందని, ఆయన నాయకత్వంలోనే దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురాగలమని గౌడ్ తెలిపారు.ఆదివాసీ సమస్యలపై నాగార్జునసాగర్‌లో వారం రోజుల క్యాంపు జాతీయ నాయకులు కొప్పుల రాజు మాట్లాడుతూ, ఆదివాసీ సమస్యల పరిష్కారానికి నాగార్జునసాగర్‌లో వారం రోజుల క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోజుకు ఎనిమిది అంశాలపై చర్చించి, అనుసరించాల్సిన కార్యాచరణను సిద్ధం చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బెల్లయ్య నాయక్, ఇతర నాయకులు కీలక అంశాలపై మాట్లాడారు.





## సీఎంఆర్‌ఎఫ్ చెక్ పంపిణీ

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన చాట్ల.వెంకటేశ్వర్లు సన్నాఫ్ గురువయ్య అను వ్యక్తికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సిఫారసు మేరకు వారి అనారోగ్య ఖర్చులకు గాను 16,000 రూపాయలు చెక్కును మంజూరు చేసినారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అలాగే మాజీ మండల అధ్యక్షులు ఎంపీపీ కోపూరు పూర్ణయ్య మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు సమక్షంలో నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిని లక్ష్మయ్య ఈ చెక్కును అందించడం జరిగినది. ఈ చెక్కు తీసుకున్నందుకు వారు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కి వారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు



## ఘనపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యానికి నిరసనగా వామపక్ష విద్యార్థి సంఘాలు (ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ) శనివారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల బంద్ ఘనపూర్ నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జనగణ జిల్లా కన్వీనర్ ఎండి యూనస్ మాట్లాడుతూ, "విద్యాశాఖ మంత్రిని నియమించకుండానే సంవత్సరం పూర్తి కావడం విద్యావ్యవస్థపై ప్రభుత్వ ఉదాసీనతకు నిదర్శనం. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాల నాణ్యత లేక విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురవడం దురదృష్టకరం. ఈ ఘటనలపై ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకుని బాధ్యత వహించాలి," అని తీవ్రంగా విమర్శించారు.విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం జవాబుదారిత్వంతో ముందుకురావాలని డిమాండ్ చేశారు. బంద్ కార్యక్రమంలో రామ్ బాబు, సాయి, మహి, రాజు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలల మూసివేతకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి మద్దతు లభించింది.



## యూత్ డే సదస్సును విజయవంతం చేయాలి

**○ బొమ్మగాని వినయ్ గౌడ్ పిలుపు**

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు మరియు యువతలో అవగాహన కల్పించేందుకు విద్యార్థి జన సమితి అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్ పిలుపునిచ్చారు. "గంజాయి మత్తు పదార్థాలు యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. ఈ మత్తుకు బానిసలు కాకండి," అంటూ ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సు ద్వారా యువతలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలపై జాగ్రత్తలేని అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.డిసెంబర్ 3వ తేదీన జరగనున్న యూత్ డే సదస్సు విజయవంతం కావాలని ఆయన స్వయంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ఉపాధ్యక్షుడు గడ్డం యాకూబ్ రెడ్డి, విద్యార్థి జన సమితి నాయకులు సాయి కుమార్ గౌడ్, మహేష్, మన్వీర్, శ్రీకాంత్, తరుణ్, రాకేష్, కార్తీక్, నవీన్, లోకేష్, మధు, సంతోష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ యూనిఫారాన్ని ధరిస్తున్నందుకు మనమందరం గర్వపడాలి

**○ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపిఎస్**

**వరంగల్ క్రైమ్,తెలంగాణ ముచ్చట్లు:**

పోలీస్ ఉద్యోగంలో చేరి ఖాకీ యూనిఫారాన్ని ధరిస్తునందుకు మనమందరం గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన పోలీస్ కానిస్టేబుళ్ళకు సూచించారు. తొమ్మిది నెలల పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించేందుకుగాను నూతనంగా బాధ్యతలు చేపట్టిన 578 పోలీస్ కానిస్టేబుళ్ళతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం సమావేశమయ్యారు. ఇటీవల వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 376 మంది సివిల్ కానిస్టేబుళ్ళు ఇందులో పురుషులు 244 మంది కాగా, 123 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళు వున్నారు. అలాగే శిక్షణ పూర్తి చేసిన వారిలో ఆర్మ్మాడు రిజర్వ్ విభాగానికి చెందిన మొత్తం 211 మందిలో 168 పరుషులు కాగా, 43 మంది మహిళ ఆర్మ్మడ్ రిజర్వ్ కానిస్టేబుళ్లు వున్నారు. ఈ సందర్భంగా 376 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ళకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 145 మంది కానిస్టేబుళ్ళు, వెస్ట్ జోన్‌కు 119 మంది, ఈస్ట్ జోన్ పరిధిలో 68 కానిస్టేబుళ్ళు కాగా, మరో ఐదుగురు కానిస్టేబుళ్ళను ఇతర విభాగాలకు కేటాయించడం జరిగింది.

నూతన పోలీస్ కానిస్టేబుళ్ళను ఉద్యేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూక ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమని, ఈ పోలీస్ ఉద్యోగం ద్వారా ప్రజలకు మంచి చేయడం ద్వారా మీపై ప్రజలకు గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు, మీకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని, మీరు నిర్వర్తించే విధులతో సమాజంలో భరోసా కలిగితే పోలీసులు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని, విధి నిర్వహణలో ఎన్నిఒతిళ్ళు వచ్చినే కంగారు పడకుండా ఓర్పు, సహనంతో విధులు నిర్వహించాలి. శాఖ పరమైన ఎలాంటి సమస్యలు వుంటే అధికారుల దృష్టికి తీసుకవస్తే వాటిని అధికారులు పరిష్కరిస్తారని పోలీస్ కమిషనర్ నూతన కానిస్టేబుళ్ళకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, ఏ.ఓ రామకృష్ణ, ఏసిపి అనంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, శ్రీధర్‌తో పాటు పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.





## మునుగోడు నియోజకవర్గానికి చిన్న నీటి వనరుల పటిష్టతకు సమగ్ర ప్రణాళిక

**మునుగోడు,తెలంగాణ ముచ్చట్లు:**

మునుగోడు నియోజకవర్గంలోని చిన్న నీటి వనరులను పటిష్టం చేయడానికి నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమీక్ష నిర్వహించి సమగ్రమైన కార్యాచరణ రూపొందించారు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన మునుగోడులో కురిసే ప్రతి నీటిబొట్టును చెరువులకు మళ్లించి భూగర్భ జలాల పెరుగుదలతో పాటు వ్యవసాయానికి మద్దతు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు.నియోజకవర్గంలో ఉన్న 669 చెరువులలో గొలుసు కట్టు చెరువులకు నీరందించే ఫీడర్ ఛానళ్లను పటిష్టం చేయడం, చెరువులలో పేరుకుపోయిన పూడికను తొలగించడం, కట్టలను బలపరచడం వంటి పనులను విడతల వారీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ చర్యలు భూగర్భ జలాలను పునరుద్ధరించి, నీటి వనరుల నిర్వహణను మెరుగుపరిచే దిశగా కీలకంగా ఉండనున్నాయి.





## టీఎస్ యూటిఎఫ్ ధర్మసాగర్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటిఎఫ్) ధర్మసాగర్ మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీకి జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని ప్రథమ ప్రాధాన్యత ఓటుతో గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.

ఈ మండల మహాసభలో జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్, చుంచుకాల లింగారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె సదానందం తదితరులు పాల్గొన్నారు.టీఎస్ యూటిఎఫ్ ధర్మసాగర్ మండల నూతన కమిటీ:అధ్యక్షులు: టీ. శివరాతన్ సింగ్ (ప్రాథమిక పాఠశాల ధర్మసాగర్ బాలికలు)ధాన కార్యదర్శి: కే. సురేష్ (జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ధర్మసాగర్ బాలురు)ఉపాధ్యక్షులు: ఎం.గిరిధారచార్యులు (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మళ్లాకపల్లి), కే. రాజమ్మ (జిల్లాపరిషత్ ఉన్నత ధర్మసాగర్ బాలురు)

కోశాధికారిగా: గణేష్ (జిల్లాపరిషత్ పాఠశాల ధర్మసాగర్ బాలికలు)కార్యదర్శులు: రవీందర్ (ప్రాథమిక పాఠశాల ముప్పారం), రవీందరెడ్డి (యూపీస్ సోమదేవరపల్లి పాఠశాల), కిరణ్మయి (జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ధర్మసాగర్ బాలురు)

ఈ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి, ముందుకు సాగేందుకు ఉత్సాహంగా పని చేయాలని పలువురు నాయకులు కోరారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# అంగన్ వాడీ కేంద్రాలకు పాల సరఫరాలో గ్యాప్ ఉండొద్దు

- 100 శాతం టార్గెట్ ను రీచ్ కావాలిసిందే
- మూడు నెలల సమయం ఇస్తున్నాం
- పాల సరఫరాను విజయ డెయిరీ మెరుగు పరుచుకోవాలి
- పోషకాహార తెలంగాణే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ఆరోగ్య లక్ష్మీ పథకంపై మంత్రి సీతక్క సమీక్ష

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

అంగన్ వాడీ కేంద్రాలకు చేసే పాల సరఫరాలో ఎటువంటి గ్యాప్స్ లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాలు జారీచేసారు. మారు మూల ప్రాంతాల్లోని అంగన్ వాడీ కేంద్రాలను సకాలంలో పాల సరఫరా జరగాల్సిందేనని స్పష్టం చేసారు. పోషకాహార తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మీ పథకం పై మంత్రి సీతక్క శనివారం నాడు సచివాలయంలో తన చాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాలకు జరుగుతున్న పాల సప్లై పై మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర ఉన్నతాధికారులతో కలసి మంత్రి సీతక్క సమీక్షించారు.

గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మీ పథకాన్ని అమలు చేస్తుంది. ఇందులో బాగంగా ప్రతి రోజ 200 ఎం ఎల్ పాలను గర్భిణీలు, బాలింతలకు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పంపిణి చేస్తారు. ప్రభుత్వ విజయ డెయిరీ టెట్రా ప్యాకెట్ల అంగన్ వాడీ కేంద్రాలకు సప్లై చేస్తుంది. గత డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 1.67 కోట్ల లీటర్ల సరఫరా కోసం ఆర్డర్ చేయగా...1.56 కోటి లీటర్ల పాలను విజయా డెయిరీ సరఫరా చేయగలిగింది. అంటే 94 శాతం మేర సప్లై చేయగలిగింది. అయితే కొన్ని అంగన్ వాడీ సెంటర్లకు సకాలంలో పాలు సప్లై కాకపోవడం పట్ల మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం కోరినంత మేర పాలు సరఫరా చేయగలరా? లేదా?..అంత సామర్థ్యం ఉందా? లేదా? సరిపోయినంత సప్లై చేసే శక్తి లేకపోతే..మీ ఇండెంట్ ను తగ్గించి ఇతర సంస్థల ద్వారా సప్లై చేసుకోవాలా అని విజయ డెయిరీ ప్రతినిధులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. మరో మూడు నెలల పాటు అవకాశం ఇస్తామని..పాల సరఫరా సంతృప్తికరంగా లేకపోతే ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ విజయ డెయిరీ రైతుల నుంచి పాలను సేకరిస్తుందని...అందుకే రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు విజయ డెయిరీ నుంచి పాలను కొనుగోలు చేస్తున్నామని గుర్తు చేసారు. రైతుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు తమకు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంరక్షణ అంతే ముఖ్యమని మంత్రి సీతక్క స్పష్టం చేసారు. అందుకే అంగన్ వాడీ కేంద్రాలకు జరిగే పాల సప్లై లో ఏలాంటి గ్యాప్స్ లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. ఆరోగ్య తెలంగాణ, పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని..ఆ లక్ష్యాన్ని చేరుకునే దిశగా పనిచేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అయ్యే పాల నాణ్యతను స్వయంగా రుచి చూసి మంత్రి సీతక్క పరిశీలించారు. పాల నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. ప్రస్తుతం లీటర్ టెట్రా ప్యాక్ ను రూ.57 కి విజయ డెయిరీ సరఫరా చేస్తుంది. ధరలను సవరించాలని విజయా డెయిరీ ప్రతిపాదించగా..మంత్రి తిరస్కరించారు. మూడు నెలల పాటు ఏలాంటి గ్యాప్స్ లేకుండా పాలను సరఫరా చేసిన తర్వాత మరో సారి సమీక్షించి ధరల పెంపు పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసారు మంత్రి సీతక్క.



# శివపార్వాతుల కళ్యాణ కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న కుడా చైర్మన్ దంపతులు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన శివపార్వాతుల కళ్యాణ కార్తీక దీపోత్సవం వందలాది భక్తుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆయన దంపతులు హాజరై వేద పండితులతో కలిసి కార్తీక దీపాన్ని వెలిగించారు. కార్యక్రమంలో చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని” కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించిన దేవస్థానం వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు, భక్తులు మరియు ఇతర పలువురు నాయకులు పాల్గొన్నారు.



# 'ఇథనాల్ కంపెనీకి మాకు సంబంధం ఉందని నిరూపిస్తే వారికే రాసిస్తా'

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్‌లోని ప్రతిపాదిత ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఆ కంపెనీ నుంచి తన కుమారుడు ఎనిమిదేళ్ల క్రితమే తప్పుకున్నారని అన్నారు. బాధ్యత గల ప్రభుత్వం రైతుల ఆందోళనను పరిష్కరించే ప్రయత్నం చేయాలి కానీ.. బీఆర్ఎస్‌ను, వ్యక్తులను బదనాం చేయాలని ప్రయత్నం తగదని ఆక్షేపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు.బాధ్యతల్లో ఉన్న వ్యక్తులు అన్ని విషయాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ మంత్రి తలసాని సూచించారు. ఆ కంపెనీతో తమకు సంబంధం ఉన్నట్లు నిరూపిస్తే వారికే రాసిస్తానని మాజీమంత్రి వ్యాఖ్యానించారు. భవిష్యత్‌లో తమపై ఆరోపణలు చేస్తే న్యాయపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. లగచర్లలోనూ ఇదే తరహాలో కేటీఆర్‌పై బురద జల్లే ప్రయత్నం చేశారని.. ఇప్పుడు వాస్తవాలు బయటకు వస్తున్నాయని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

అసలేం జరిగింది : ఈనెల 26న నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ గుండంపల్లి గ్రామాల మధ్య ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసనలు చేసిన విషయం తెలిసిందే. ఈ నిరసనలు ఉద్రిక్తగా మారి బుధవారం ఆందోళనకారులు పోలీసులపై దాడి చేశారు. 61వ నంబరు జాతీయ రహదారి ఆందోళనకారుల అరెస్టులు, రాళ్లు రువ్వటం, పోలీసులపై దాడి, వారు పరుగులు తీయటంతో దద్దరిల్లిపోయింది. పిల్లలు, పెద్దలు నుంచి అంతా రోడ్ల మీదకు వచ్చి ప్రభుత్వ దిగివచ్చేలా చేశారు. గత రాత్రి వారు చేస్తున్న పోరాటం ఫలప్రదమైంది.

రాజకీయాలకు తావీయకుండా రెండు రోజులుగా జరిగిన ఆందోళనకు మహిళలే ముందు వరుసలో నిలిచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చస్తే చావు.. లేకుంటే ఇథనాల్ పరిశ్రమ అన్నట్లు పోరాటం చేశారు. పురుగుల మందు డబ్బాలతో రోడ్డు మీద బైఠాయించి తీవ్ర స్థాయిలో నిరసనలు తెలిపారు. అక్కడే వంటావార్పు చేశారు. ఇక్కడ భారీగా మోహరించిన పోలీసులలో కొంత మంది పోలీసులు ముందస్తు అరెస్టు చేయటం తీవ్ర ఉద్రిక్తతలకు కారణం అయింది. ఈ విషయం తెలుసుకున్న మహిళలు భారీ సంఖ్యలో దిలావర్‌పూర్ పోలీస్ స్టేషన్ ముందు.. ఆ తర్వాత నిర్మల్ బైంసా 61వ జాతీయ రహదారిపైన బైఠాయించటానికి బయలుదేరి వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు ప్రతిఘటించే క్రమంలో ఓ దశలో ఆందోళనకారులు రాళ్లు రువ్వగా పోలీసులు భయంతో పరుగులు తీశారు.. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరిరావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిళ బుధవారం చర్చలకు ఆహ్వానించారు. దీంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. వీరి మధ్య దాదాపు గంటన్నర పాటు ప్రధాన డిమాండ్లపై చర్చ జరగ్గా.. ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలి ప్రధానంగా డిమాండ్ చేశారు. అలాగే రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఆందోళనకారులకు మద్దతుగా నిలిచిన ప్రభుత్వ ఉద్యోగులపై పెట్టిన సస్పెన్షన్లను వెనక్కి తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో పరిశ్రమను ఆపేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో రైతులు ఆందోళన విరమించి ఆనందంలో తేలిపోయారు. మంత్రి సీతక్క వారితో మాట్లాడి.. కేసులను ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు



# త్వరలో హైడ్రా పోలీస్‌స్టేషన్

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ మహానగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిలో పేదల కంటే ధనవంతులు, సంపన్నులే ఎక్కువగా కనిపిస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యానించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా ఆక్రమణదారుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎవరిని ఉపేక్షించేదని లేదని రంగనాథ్ హెచ్చరించారు. బేగంపేటలోని ఓ హోటల్‌లో జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్మెంటల్ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో అర్బన్ బయోడైవర్సిటీ అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా చెరువుల పరిరక్షణ, పునరుద్దరణ చర్యలపై ఎక్కువగా దృష్టి పెట్టామన్న రంగనాథ్, లోటస్ పాండ్‌లో ఏకంగా ఓ వ్యక్తి ఎకరం స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే హైడ్రా అడ్డుకుందన్నారు. త్వరలోనే హైడ్రాకు పోలీస్ స్టేషన్ రాబోతుందని, హైడ్రాకు వచ్చే ఫిర్యాదులను వెనువెంటనే పరిశీలించి చర్యలు తీసుకోనున్నట్లు రంగనాథ్ వివరించారు. హైడ్రా చర్యలకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని, అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టు తీర్పులు కూడా స్పష్టంగా ఉన్నాయని రంగనాథ్ వెల్లడించారు.

**అక్రమనిర్మాణాల కూల్చివేతపై కోర్టు తీర్పులు స్పష్టంగా ఉన్నాయి**


చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల నిర్ధారణ.. అక్కడ నిర్మాణాలు చేపట్టరాదని, చేపడితే వాటిని కూల్చి వేయవచ్చునని కోర్టు తీర్పులు ఎంతో స్పష్టంగా ఉన్నాయన్నారు. అలాగే రహదారులు, పార్కులు, ప్రజావసరాలకోసం కేటాయించిన స్థలాలు ఆక్రమణలు కాకూండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా కోర్టులు చక్కటి దిశానిర్దేశం చేశాయని తెలిపారు. ఇందుకు ఇటీవల హైకోర్టు, సుప్రీం కోర్టు తీర్పులే నిదర్శనమని వ్యాఖ్యానించారు. జీవవైవిధ్యానికి ఊతమిచ్చేలా చెరువుల పరిరక్షణలో హైడ్రా చేస్తున్న కృషిని నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఛైర్మన్ అచలేందర్ రెడ్డి అభినందించారు.



# మేడ్చల్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

**మేడ్చల్ తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పూడూరు పరిధిలోని పత్తిగోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తిని నిల్వ చేసినటువంటి గోదాంలో శనివారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో గోదాం పూర్తిగా దగ్ధమై కూలిపోయింది. కాగా ఇందులో నిల్వ ఉంచిన పత్తి పూర్తిగా అగ్నికి ఆహుతైంది.గోదాం గేటుకు వెల్డర్ మరమ్మత్తులు చేస్తుండగా నిప్పురవ్వలు (మెరుపులు) ఎగిరి పత్తిలో పడడంతో మంటలు అంటుకున్నట్టుగా స్థానికులు తెలిపారు. కాగా సమాచారం అందుకున్న జీడిమెట్ల అగ్నిమాపక నిరోధక శాఖ అధికారులు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. కాగా దగ్ధమైన పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదిలాబాద్ బ్రాంచ్‌కు చెందినదిగా సమాచారం.



# 'నన్ను జైలుకు పంపండి' ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**

గురుకులాల కార్యదర్శిగా తాను పని చేసిన సమయంలో అవినీతి జరిగి ఉంటే ప్రభుత్వం విచారణ చేసి తనను జైలుకు పంపవచ్చని బీఆర్ఎస్ నేత, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట పడతామంటే, సమస్యలు పరిష్కరించాల్సింది పోయి మతిస్తిమితం లేని నేతలు తనపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి కొండా సురేఖ స్థాయికి తాను దిగజారలేనని, వారికి మంత్రి పదవిలో ఉండే అర్హత లేదని ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు.ఆధారాలుంటే సీబీఐ ఎంక్వైరీ వేయండి : కుట్ర చేసి విషాహారం అని మాతృమూర్తిగా ఇలా మాట్లాడతారా? అని ప్రశ్నించిన ప్రవీణ్ కుమార్, వరంగల్‌లో కొండా కుటుంబం చేసిన అఘాయిత్యాలతో ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయని ఆరోపించారు. నేర చరిత్ర పెట్టుకొని కొండా సురేఖ తమపై అభాండాలు వేస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మంత్రి సీతక్క మూలాలు మరచి మాట్లాడుతున్నారని ప్రవీణ్ కుమార్ ఆక్షేపించారు. తాను అవినీతి చేసినట్లు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణ చేయించండని సవాల్ విసిరారు. గురుకులాలపై తాము కాదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేశారని ఆరోపించారు.పిల్లల జీవితాలతో ఆడుకోవద్దు : కుట్ర ఎవరు చేస్తున్నారో బయటపెట్టాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా మారడం లేదన్న ప్రవీణ్ కుమార్, చేతకాకపోతే విద్యాశాఖను బీఆర్ఎస్‌కు అప్పగించాలని అన్నారు. కాంగ్రెస్‌కు రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. పిల్లల జీవితాలతో ఆడుకోవద్దని, రాజకీయాలు చేయవద్దని కోరారు. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి గురుకులాలు, పాఠశాలలకు వెళ్లి చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు.50 మంది విద్యార్థులు చనిపోతే విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ఒక్కరిని కూడా పరామర్శించలేదని ఆక్షేపించిన ఆయన, విద్యా కమిషన్ సీఎం రేవంత్ రెడ్డి ప్రొటెక్షన్ ఫోర్స్‌గా మారిందా? అని ప్రశ్నించారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే విద్యా కమిషన్ ఎక్కడకు పోయిందని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో సమస్యలపై అధ్యయనానికి వెళ్తున్నామని, ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా బీఆర్ఎస్‌కి 8522044336 నంబర్‌కు పంపాలని సూచించారు.



# సింగరేణి వ్యాప్తంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి : బలరాం

**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "ప్రజా పాలనప్రజా విజయోత్సవాల"ను సింగరేణిలో ఘనంగా నిర్వహించాలని, దీనికోసం అన్ని ఏరియాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సింగరేణి ఛైర్మన్, ఎండీ ఎన్.బలరాం ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన ప్రజా విజయోత్సవాల నిర్వహణపై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లిలో నిర్వహించే యువశక్తి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతులమీదగా 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందివ్వనున్నారని, వీటిలో సింగరేణి సంస్థలో ఇటీవల కొత్తగా ఉద్యోగాలు పొందిన 593 మందికి కూడా నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. ఇందుకోసం తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది : తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక కొత్త పథకాలను, కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని బలరాం తెలిపారు. ఏడాది కాలంలో 2,165 నూతన ఉద్యోగాలను కల్పించడం జరిగిందని, చరిత్రలో అత్యధికంగా 33% లాభాల వాటా బోనస్‌ను కార్మికులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్కరికి రూ.1,90,000 వరకు లాభాల వాటా అందిందని పేర్కొన్నారు. అలాగే తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులకు కూడా 5,000 రూపాయల లాభాల వాటా పంపిణీ చేశామని తెలిపారు. గత ఏడాది పాలనలో సింగరేణి సంస్థలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. దీపావళి బోనస్‌గా ఒక్కొక్కరికి రూ.93,750 : అలాగే దీపావళి బోనస్ (పి.ఎల్.ఆర్.ఎస్) ఒక్కొక్కరికి రూ.93,750 చెల్లించడం జరిగిందన్న ఆయన, ఇది అంతకుముందు ఏడాది కన్నా రూ.50 కోట్లు అధికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త గనులను పొందడం కోసం ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ కోసం స్వయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆ రాష్ట్రానికి వెళ్లి సంబధిత అనుమతులు సాధించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థ మాత్రమే చేపట్టే విధంగా ప్రత్యేక చొరవ చూపించడం జరుగుతోందన్నారు.ఘనంగా ప్రజాపాలన ఉత్సావాలు నిర్వహించాలి : సింగరేణివ్యాప్తంగా ఇంకా మరెన్నో కొత్త కార్యక్రమాలను కూడా త్వరలో చేపట్టనున్నామని వివరించారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, శాఖల్లో కూడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డిఎం సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.295 కోసం ఏడేళ్ల పోరాటం

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు:**

తన బ్యాంకు ఖాతా నుంచి అక్రమంగా రూ.295 కట్ చేసినందుకు బ్యాంకుపైనే ఏకంగా ఏడేళ్ల పాటు పోరాటం చేశాడు ఓ వ్యక్తి. ఎందుకు కట్ చేసిందో బ్యాంక్ సరైన సమాధాన ఇవ్వకపోవడం వల్ల కన్జ్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేశాడు. అందుకోసం రూ.3 వేలకుపైనే ఖర్చు చేశాడు. ఏడేళ్ల తర్వాత కోర్టు ఆ వ్యక్తికి అనుకూలంగా తీర్పునిస్తూ రూ.295తో పాటు రూ.4వేలు పరిహారంగా చెల్లించాలని బ్యాంక్‌ను అదేశించింది. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్‌లో జరిగింది.

**ఇదీ జరిగింది**

పనాగర్‌కు చెందిన నిశాంత్ తామ్రకార్ అనే వ్యక్తి 2017లో వాషింగ్ మెషీన్‌ను ఈఎమ్ఐ విధానంలో కొనుగోలు చేశాడు. అందుకోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాను ఉపయోగించాడు. ఒకసారి ఆ నెల కట్టాల్సిన ఈఎంఐతో పాటు అదనంగా రూ.295 కూడా కట్ అయ్యాయి. దీని గురించి తెలుసుకునేందుకు వాషింగ్ మెషీన్ కొన్న కంపెనీ దగ్గరకు వెళ్లి అడిగాడు. అక్కడ ఆ నగదు కట్ చేసింది మేం కాదు, బహుశా బ్యాంక్ కట్ చేసుంటుందని వారు చెప్పారు. దీంతో బ్యాంక్‌ను సంప్రదించిగా చెక్ డిడక్షన్ ఛార్జీ కోసం రూ.295 కట్ చేసినట్లు చెప్పారు. దీనితో తాను అకౌంట్‌లో తగినంత మొత్తాన్ని ఎప్పుడూ ఉంచుతానని, చెక్ బౌన్స్ కావడానికి అవకాశం లేదని బ్యాంక్‌కు తెలిపాడు. ఎలాగైనా తన రూ.295లను వెనక్కు ఇవ్వాలని కోరాడు. కాను బ్యాంక్ అందుకు ఒప్పుకోలేదు. దీనితో బ్యాంక్ దగ్గర నుంచి తన డబ్బును తిరిగి తీసుకోవాలని నిశాంత్ నిర్ణయించుకున్నాడు.

**ఏడేళ్లుగా విచారణ**

అందుకోసం లాయర్ రోహిత్ పైగ్వార్‌ను కలిసిన నిశాంత్ జరిగిందంతా చెప్పాడు. దీనిపై కన్జ్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయొచ్చని, అందుకోసం రూ. 3000లను డిపాజిట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎంత ఖర్చు అయినా సరే బ్యాంక్ తన తప్పు తెలుసుకునేలా చేయాలని నిశాంత్ లాయర్‌తో చెప్పాడు. దీంతో జబల్‌పుర్ కన్జ్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేశాడు. 2017 నుంచి ఈ కేసు విచారణ జరుగుతోంది. కానీ రూ.295 ఎందుకు కట్ చేశారనేది మాత్రం బ్యాంక్ చెప్పలేకపోయింది. దీంతో 7 సంవత్సరాల తర్వాత నవంబర్ 29న(శుక్రవారం) నిశాంత్‌కు అనుకూలంగా కోర్టు తీర్పునిచ్చింది. రూ.295తో పాటు డిపాజిట్ చేసిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని బ్యాంకును ఆదేశించింది.

**'రెండు నెలల్లో చెల్లించపోతే జరిమానా'**

నిశాంత్‌కు రూ.295తో పాటు మొత్తం రూ.4000 రూపాయలను రెండు నెలల్లో చెల్లించాలని బ్యాంక్‌ను ఆదేశించినట్లు అడ్వకేట్ రోహిత్ తెలిపారు. ఆ మొత్తాన్ని రెండు నెలల్లో చెల్లించకపోతే సంబంధిత అధికారికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధిస్తారని పేర్కొన్నారు. ఈ తీర్పుపై నిశాంత్ స్పందిస్తూ, తాను డబ్బు కోసం ఇదంతా చేయలేదని తెలిపాడు. కేవలం బ్యాంక్‌కు గుణపాఠం చెప్పడం కోసమే తాను ఇదంతా చేశానని చెప్పాడు.

# ఏఈఈ అక్రమాస్తులు రూ.150 కోట్లకు పైగా ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ

**తెలంగాణ ముచ్చట్లు:**

ఓ నీటి పారుదల శాఖ ఏఈఈ అక్రమాస్తులు రూ.150 కోట్లకు పైగా ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పీబీఈఎల్ సిటీ అపార్ట్‌మెంట్‌లోని నిఖేశ్ కుమార్ ఇంట్లో ఏసీబీ ఆధికారులు సోదాలు నిర్వహించారు. ఉదయం ఆరు గంటల నుంచి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. నిఖేశ్ కుమార్ ఇంటితో పాటు అతని బంధువులు, సన్నిహితుల ఇళ్లలోనూ ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. మొత్తం 30 ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోంది. అతనికి ఫాంహౌస్, వ్యవసాయ భూములు, భవనాలు ఉన్నట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. కేజీల కొద్ది బంగారం కూడా గుర్తించారు. ఇప్పటి వరకు అతని ఆస్తుల విలువ రూ.150 కోట్లుగా ఉన్నట్లు గుర్తించారు.



# శ్రద్ధాకి ఆ సినిమాలపై మోజు.. ఛాన్స్ దక్కేనా?

తాజాగా ఒక ఇంటర్వ్యూలో శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ... తనకు సైన్స్ ఫిక్షన్ సినిమాలు, సోషియో ఫాంటసీ సినిమాలంటే చాలా ఇష్టం అని, అలాంటి సినిమా కథలతో తన వద్దకు వస్తే తప్పకుండా నటిస్తాను అంటూ దర్శక నిర్మాతలకు ఇండైరెక్ట్‌గా సూచించింది.

నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న 'డాకు మహారాజ్' సినిమాలో ఒక హీరోయిన్‌గా శ్రద్ధా శ్రీనాథ్ నటిస్తున్న విషయం తెల్సిందే. సంక్రాంతికి రాబోతున్న ఆ సినిమాపై శ్రద్ధా చాలా ఆశలు పెట్టుకుంది. ఇటీవలే శ్రద్ధా 'మెకానిక్ రాకీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. అయితే నటిగా ఆమెకు మంచి పేరును తెచ్చి పెట్టింది. నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించడం ద్వారా శ్రద్ధా నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా ఇంకా కమర్షియల్ హీరోయిన్‌గా శ్రద్ధా నిలదొక్కుకోలేక పోయింది. కారణం ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటూ ఉంది.

తాజాగా ఒక ఇంటర్వ్యూలో శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ... తనకు సైన్స్ ఫిక్షన్ సినిమాలు, సోషియో ఫాంటసీ సినిమాలంటే చాలా ఇష్టం అని, అలాంటి సినిమా కథలతో తన వద్దకు వస్తే తప్పకుండా నటిస్తాను అంటూ దర్శక నిర్మాతలకు ఇండైరెక్ట్‌గా సూచించింది. అయితే అలాంటి కథలతో ఈమె వద్దకు ఏ దర్శకుడు నిర్మాత వెళ్తాడు అనేది చూడాలి. శ్రద్ధా శ్రీనాత్ స్కిన్ షోకి దూరంగా ఉండటంతో పాటు, పాత్ర విషయంలో చాలా కండీషన్స్ పెడుతుంది అంటూ గతంలో టాక్ ఉండేది. ఇప్పుడు ఈ అమ్మడు కథ విషయంలో పాత్రల విషయంలో పెద్దగా పట్టింపు లేకుండా సినిమాలు చేస్తుందని ఈ మధ్య కాలంలో కమిట్ అయిన సినిమాలను చూస్తే అర్థం అవుతుంది.సోషల్ మీడియాలో ఇతర హీరోయిన్స్ జోరుగా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటే ఈమె మాత్రం చాలా ఆరుదుగా మాత్రమే ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అంతే కాకుండా సినిమాల్లోనూ సీరియస్ పాత్రలు ఎక్కువ ఎంపిక చేసుకోవడంతో పాటు, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండే పాత్రలకు దూరంగా ఉంటుంది. లేడీ ఓరియంటెడ్ సినిమాలకే ఈమె సెట్ అవుతుందా అనే అనుమానం కలిగేలా కొన్ని సినిమాలను ఈమె ఎంపిక చేసుకుంటూ ఉంటుంది అంటూ మీడియా సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతూ ఉంటుంది.

దక్కేనా చూడాలి.



# దీపికా పదుకొనే టచ్ చేయలేకపోతున్నారా..?

బాలీవుడ్ అనాల భామ దీపిక పదుకొనె ఈ ఇయర్ ఫైట్ తో పాటు కల్కి 2898 AD, సింగం ఎగైన్ సినిమాల్లో నటించింది. కల్కి సినిమాలో సుమతి పాత్రలో దీపిక నటన సినిమాకు ఎంతో హెల్ప్ అయ్యింది. దీపిక ప్రగ్నన్సీ వల్ల తన సినిమాలు బాగా తగ్గిపోయాయని చెప్పొచ్చు అయినా కూడా అమ్మడి క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. కల్కి తో సౌత్ ఆడియన్స్ ను అలరించిన అమ్మడు మరోసారి అలాంటి ఛాన్స్ కోసం ఎదురుచూస్తుంది.సౌత్ లో ముఖ్యంగా తెలుగులో దీపిక అవకాశాలను అందుకోవాలని చూస్తుంది. కానీ దీపిక కు నచ్చే కథలు మాత్రం రావట్లేదట. కల్కి లో తన పాత్ర వెయిట్ ఉంది కాబట్టి ఒప్పేసుకున్న అమ్మడు మళ్లీ తెలుగు సినిమా చేయాలంటే అలాంటి కథలే కావాలని అంటుందట. ఈమధ్య ఒక తెలుగు మేకర్ దీపికని వారి సినిమాలో తీసుకోవాలని అడిగితే కథ సంగతి ఏమో కానీ భారీ రెమ్యునరేషన్ అడిగి షాక్ ఇచ్చిందట.కల్కి కోసమే దాదాపు అమ్మడు 10 కోట్ల దాకా రెమ్యునరేషన్ అందుకుందని టాక్. నెక్స్ట్ సినిమాకు 15 కోట్లు ఐతేనే చేస్తానని అంటుందట. ఐతే చేసేది పాన్ ఇండియా సినిమానే బడ్జెట్ కూడా 300 కోట్ల పై మాటే అయినా కూడా ఆమెకు 15, 20 కోట్లు ఇవ్వడం కష్టమని భావిస్తున్నారట. దీపిక క్రేజ్ సినిమాకు చాలా ప్లస్ అవుతుంది. ఆమె అడిగిన రెమ్యునరేషన్ ఇవ్వడం వల్ల సినిమాకు చాలా హెల్ప్ అవుతుంది. అంతేకాదు ఛాలెంజింగ్ పాత్ర అయితే దీపిక నటన సినిమా మీద భారీ ఇంపాక్ట్ చూపిస్తుంది. కెరీర్ మొదటి నుంచి అటు గ్లామర్ తో పాటు ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ సత్తా చాటుతున్న దీపికా ఇన్నేళ్ల కెరీర్ లో ఎప్పుడూ తన గ్రాఫ్ పడిపోకుండా చూసుకుంటూ వస్తుంది.రణ్ వీర్ తో పెళ్లి తర్వాత సినిమాల విషయంలో దూకుడు తగ్గుతుంది అనుకుంటే అది డబుల్ అయ్యేలా అమ్మడు రెచ్చిపోతుంది. ప్రస్తుతం చేతిలో సినిమాలేవి లేకపోయినా దీపిక మాత్రం తనకు నచ్చిన కథ అడిగిన రెమ్యునరేషన్ ఇస్తేనే సినిమా చేస్తానని గట్టిగా చెబుతుందని తెలుస్తుంది. ఎలాగు కల్కి 2 లో దీపిక ఉండే అవకాశం ఉంది. మరో తెలుగు సినిమాలో ఆమెను చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నా కూడా అమ్మడి రెమ్యునరేషన్ డిమాండ్ చూసి అందరు వెనక్కి తగ్గుతున్నారు.

## sports స్పోర్ట్స్ sports



# షమీకి మళ్లీ గాయమా? ఆసీస్ సిరీస్‌కు కష్టమే!

టెస్టుల్లో మళ్లీ టీమ్ ఇండియాలోకి రీఎంట్రీ ఇవ్వాలని చూస్తున్న పేసర్ మహ్మద్ షమీని గాయాలు వెంటాడుతూనే ఉన్నాయి. దేశవాళీ క్రికెట్‌లో ఆడుతున్న షమీ మరోసారి గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బంగాల్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న షమీ, మధ్యప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్ చేసేటప్పుడు తీవ్రంగా ఇబ్బందిపడ్డాడు.గ్రౌండ్‌లోనే కూర్చుండిపోయిన షమీ! - చివరి ఓవర్‌లో 22 పరుగులను కాపాడుకోవాల్సిన సమయంలో బౌలింగ్‌కు వచ్చిన షమీ నడుము కింది భాగంలో నొప్పితో విలవిల్లాడిపోయాడు. మైదానంలోనే కూర్చుండియాడు. దీంతో బంగాల్ క్యాంప్‌లో ఆందోళన నెలకొంది. గాయం తీవ్రతపై అనుమానం రాగా, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మెడికల్ ప్యానెల్ హెడ్ నితిన్ పటేల్ వెంటనే స్పందించి షమీని పరీక్షించాడు. షమీకి ఎలాంటి గాయం కాలేదని, బాగానే ఉన్నాడని చెప్పాడు. దీంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.అసీస్ టూర్‌కు కష్టమే! - మూడో టెస్టు నాటికి ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటే ఆసీస్ పర్యటనకు షమీకి అవకాశం ఇస్తామని ఇప్పటికే మేనేజ్‌మెంట్ షరతు పెట్టింది. ఇప్పుడు, షమీ మళ్లీ గాయపడినట్లు కథనాలు వస్తున్నాయి. ఒకవేళ షమీ గాయపడితే బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో అతడు ఆడడం దాదాపు కష్టమే.ఏడాదిగా ఆటకు దూరం - వన్డే ప్రపంచ కప్ 2023 తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న షమీ ఏడాదిపాటు క్రికెట్‌కు దూరమయ్యాడు. నెమ్మదిగా గాయం నుంచి కోలుకున్నాడు. బంగాల్ తరఫున రంజీ మ్యాచ్‌లు ఆడి ఫామ్‌తో పాటు ఫిట్‌నెస్ నిరూపించుకొనేందుకు ప్రయత్నించాడు. బౌలింగ్ పరంగా ఫర్వాలేకపోయినప్పటికీ మోకాలిలో వాపు వచ్చినట్లు తేలింది. మరోవైపు, వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో షమీ విషయంలో బీసీసీఐ రిస్క్ తీసుకోవడం లేదు. అతడు 100శాతం ఫిట్‌నెస్ సాధిస్తేనే అతడిని టీమ్ ఇండియా తరఫున ఆడించాలని యోచిస్తోంది.

మధ్యప్రదేశ్ విన్ - సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో బంగాల్, మధ్యప్రదేశ్ జట్లు శుక్రవారం తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగాల్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య చేధనలో మధ్యప్రదేశ్ సక్సెస్ అయ్యింది. 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సుభాన్షు సేనాపతి, పాటిదార్ అర్ధశతకాలతో రాణించారు. ఈ మ్యాచ్ లో బంగాల్ స్టార్ పేసర్ షమీ 4 ఓవర్లు వేసి ఏకంగా 38 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ తీయలేదు.



# భారత్, ఆసీస్ రెండో టెస్టు - రోహిత్ బ్యాటింగ్ ప్లేస్‌పై చర్చ!

వ్యక్తిగత కారణాలతో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టుకు దూరమైన కెప్టెన్ రోహిత్ శర్మ, రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తున్నాడు. డిసెంబరు 6న అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో మొదలయ్యే ఈ మ్యాచ్‌లో రోహిత్ ఏ స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడనేదానిపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది. కెరీర్ ఆరంభంలో మిడిలార్డర్లో బ్యాటింగ్ చేసిన రోహిత్, తర్వాత ఓపెనర్‌గా ప్రమోషన్ పొందాడు. పరిమిత ఓవర్ల క్రికెట్లో అయినా, టెస్టుల్లో అయినా ఓపెనర్ అయ్యాకే రోహిత్ సక్సెస్ అయ్యాడు. తన భాగస్వాములు మారుతున్నారు కానీ, మరో ఎండ్‌లో ఇన్నింగ్స్‌ను ఆరంభించేది మాత్రం రోహిత్ శర్మనే కావడం గమనార్హం.

కాగా, రోహిత్ అందుబాటులోకి లేని తొలి టెస్టులో యశస్వితో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అతడు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ నిలకడగా రాణించాడు. వరుసగా 26, 77 పరుగులు చేశాడు. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో యశస్వితో రాహుల్ ద్విశతక భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్ భారత్ గెలిచేలా చేశాడు. దీంతో రాహుల్‌ను ఓపెనర్ గానే కొనసాగించడం మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మరి రోహిత్ ఏ స్థానంలో బ్యాటింగ్‌కుటీమ్ ఇండియా ప్లేయర్ కేఎల్ రాహుల్ స్వతహాగా ఓపెనరే. కానీ జట్టు అవసరాల దృష్ట్యా మిడిలార్డర్లో బ్యాటింగ్‌కు వస్తున్నాడు. కానీ అక్కడ కన్నా ఓపెనింగ్‌లోనే రాహుల్ ఎక్కువ సక్సెస్ అయ్యాడు. ఒకవేళ రెండో టెస్ట్‌కు రాహులే ఓపెనింగ్ చేసేట్లయితే రోహిత్ ఏ స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడనేది ఆసక్తికరంగా మారింది. రోహిత్ కోసం పడిక్కల్, ధ్రువ్ జురెల్‌ల్లో ఎవరో ఒకరు తుది జట్టు నుంచి తప్పుకోవాల్సి ఉంటుంది. పడిక్కల్‌ను తప్పించేట్లయితే మూడో ప్లేస్‌లో, ధ్రువ్ జురెల్ తప్పకునేట్లయితే మిడిలార్డర్లో రోహిత్ ఆడే అవకాశం ఉంది. అయితే ఓపెనింగ్‌లో కాదంటే మూడో స్థానంలో ఆడడంలో ఇబ్బంది లేదు,

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in